# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

గురువారం 25, ఆగష్టు 2022 | 16 పేజీలు




16లో...

## సకాలంలో పంట రుణాలు అందించాలి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అనుదీప్

# కలవరపెడుతున్న.. జ్వరాలు



ప్రభాతవార్త, ఖమ్మం : ఉమ్మడి ఖమ్మం జిల్లాలో విష జ్వరాలతో ప్రజలు మంచాన పడుతున్నారు. కాగా అధికారులు గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు తూతూమంత్రంగా చేస్తూ మమ అనిపిస్తున్నారనే విమర్శలున్నాయి. వర్షాలు పడ్డప్పుడు మాత్రం వరద నీరు నిలిచిన ప్రాంతాల్లో బ్లీచింగ్ చల్లి చేతులు దులుపుకుంటున్నారు. ఇప్ప టికే డెంగ్యూ, మలేరియా ఇతర వైరల్ జ్వరాలతో ఆసుపత్రులన్నీ రోగులతో నిండిపోయాయి. డెంగ్యూ జ్వరంగా నిర్ధారణ అయితే రక్తకణాలు తగ్గుముఖం పట్టి ప్రమాద భరితంగా మారుతున్న పరిస్థితి నెలకొన్నది. దాంతో చిన్నపాటి జ్వరాలు సోకినా ప్రజలు భయాందోళన చెందుతున్నారు.

2లో..

- గ్రామాల్లో పడకేసిన పారిశుద్ధ్యం
- దోమల నియంత్రణకు చర్యలు నిల్
- అటవీ గ్రామాల్లో అగుపించని పరిశుభ్రతా చర్యలు
- రోగులతో ఆసుపత్రులు కిటకిట

## మావోయిస్టులు.. ఆదివాసీలపై బెదిరింపులు మానుకోవాలి

-సెక్షన్ కమాండర్ మిలిషియా సభ్యుడి లొంగుబాటు

-వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పి వినీత్




2లో...

కొత్తగూడెం క్రైమ్ ప్రభాతవార్త : మావోయిస్టుల యువతి, యువకులను మైనర్ బాలికలను బలవంతంగా ఉద్యమంలోకి తీసుకెళ్ళి వారి జీవితాలను నాశనం చేస్తున్నారని, ఎంతో భవిష్యత్తు ఉన్న వీరికి ప్రజా వ్యతిరేక కార్య కలాపాలకు ఉప యోగించుకొని కే సుల్లో ఇరికించి వారి జీవితాలను నాశనం చేస్తున్నారని కాలం చెల్లిన సిద్దాంతాల వలన ఎటువంటి ఉపయోగం లేదని జిల్లా ఎస్పి వినీత్ అన్నారు. బుధవారం మావోయిస్టు సెక్షన్ కమాండర్ వెకో

## ఈబర్త్ పోర్టల్‌లో ప్రసవాల నమోదు తప్పనిసరి

జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి బి.మాలతి



9లో...

## నగర అభివృద్ధి పనులు యుద్ధప్రాతిపదికన పూర్తిచేయాలి


16లో...

ఖమ్మం జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్





## సంక్షేమ బాలుర గురుకులంలో పురుగుల అన్నంతో భోజనం



16లో...






# అదుపుతప్పి ఇద్దరిపైకి దూసుకెళ్లిన మినీ వ్యాన్

## -ఒకరి పరిస్థితి విషమం హైదరాబాద్‌కు తరలింపు-కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు

చుంచుపల్లి ఆగస్టు 24 ప్రభాతవార్త

డ్రైవర్ నిద్రమత్తులో మినీ వ్యాన్ అదుపుతప్పి ఇద్దరిపైకి దూసుకెళ్లిన సంఘటన బుధవారం చుంచుపల్లి మండలంలోని పెనగడప పంచాయతీలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సమీపంలో చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించిన బంధువులు, పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పెనగడపకు చెందిన కొంచెం మల్లయ్య, రుద్రంపూర్ మిలీనియం కాలనీకి చెందిన చింతమల్ల నవీన్‌లు 21వ జాతీయ రహదారి ప్రక్కన మాట్లాడుకుంటున్నారు. అదే సమయంలో తమిళనాడు నుండి కొత్తగూడెం వస్తున్న టి.ఎస్.57బిఎం7339 నంబర్‌గల మినీ వ్యాన్ అదుపుతప్పి మల్లయ్య, నవీన్‌లపైకి దూసుకెళ్లింది. ఇరువురు వాహనం కింద



చిక్కుకోగా స్థానికులు వాహనాన్ని లేపి వారిని బయటికి తీశారు. ఇద్దరికీ తీవ్ర గాయాలు కావడంతో మల్లయ్యను ప్రభుత్వ ఆసుపత్రికి, నవీన్‌ను సింగరేణి ప్రధాన ఆసుపత్రికి తరలించి



చికిత్స చేస్తున్నారు. ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. వీరిలో మల్లయ్యను మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలించారు. మినీ వ్యాన్ డ్రైవర్ నిద్రమత్తులో ఉండటం వల్లనే వాహనం అదుపుతప్పి ఇద్దరిపైకి దూసుకెళ్లిందని ఈ ఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## పింజర మడుగులో ముమ్మరంగా ఫాగింగ్

కామేపల్లి, ఆగస్టు 24 ప్రభాతవార్త:



కామేపల్లి మండలం పింజర మడుగు పంచాయితీ పరిధిలోని గ్రామాల్లో బుధవారం రాత్రి ముమ్మరంగా ఫాగింగ్ నిర్వహించారు. దోమల నివారణకు సర్పంచ్ గుగులోత్ దేవి, పంచాయితీ కార్యదర్శి అనురాధ, ఉప సర్పంచ్ ఇంజం నాగభూషణం సారధ్యంలో పంచాయితీ సిబ్బంది ఫాగింగ్ నిర్వహించారు. పంచాయితీ ఆధ్వర్యంలో దోమలు వృద్ధి చెందకుండా, సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా ముందు జాగ్రత్త చర్యగా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీరు నిల్వ ఉండకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, తాజా ఆహారపదార్థాలను తీసుకోవాలన్నారు. మనం తీసుకునే జాగ్రత్తలపైనే మన ఆరోగ్యం ఆధారపడి ఉండన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ సిబ్బంది మల్లెంపాటి వెంకటేశ్వర్లు, వెంకన్న, మంగీలాల్, సర్వయ్య, గ్రామపెద్దలు గుగులోత్ భాషనాయక్ పాల్గొన్నారు.


## రాష్ట్ర స్థాయి పోటీలకు రామచంద్రరాజు ఎంపిక

కామేపల్లి, ఆగస్టు 24 ప్రభాతవార్త :



కామేపల్లి మండలం గోపాలపురం, పింజరమడుగు ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు టి.రామచంద్రరాజు క్యారంలో జిల్లా స్థాయిలో విజేతగా నిలిచారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. అందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. బుధవారం ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో జరిగిన ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ జిల్లా స్థాయి టోర్నమెంట్‌లో రామచంద్రరాజు క్యారం సింగిల్స్‌లో విజేతగా నిలిచి రాష్ట్ర పోటీలకు ఎంపికైనట్లు జిల్లా యువజన క్రీడాధికారి పరందామరెడ్డి తెలిపారు. కాగా జిల్లా విజేతగా నిలిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన రాజును మండల విద్యాధికారి దుగ్గిరాల జయరాజు, మండలంలోని పలువురు ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, అధికారులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, పాఠశాల యాజమాన్యకమిటీలు హర్షం వ్యక్తం చేశారు. రాజును అభినందించారు. ఆయన ప్రతిభను ప్రదర్శించారు. రాష్ట్ర స్థాయిలో కూడా విజేతగా నిలవాలని వారు ఆకాంక్షించారు.

## ఎట్టకేలకు పెద్దలచ్చతండాలో సమస్య పరిష్కారం





కామేపల్లి, ఆగస్టు 24 ప్రభాతవార్త:

కామేపల్లి గ్రామ పంచాయితీ పరిధిలోని పెద్దలచ్చతండాలో సీసీ రోడ్డుపై వర్షపు నీరు భారీగా ఆగి గిరిజనులు చాలా కాలంగా తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారు. దీంతో పాలకవర్గం స్పందించి వైస్ ఎంపీపీ అజ్మీర విజయలక్ష్మీరాజులు ఆధ్వర్యంలో సర్పంచ్ అజ్మీరా రాందాస్ నాయక్ సహకారంతో డ్రైనేజీ నిర్మాణం చేపట్టి సీసీ రోడ్డుపై నీరు నిల్వ ఉండకుండా మరమ్మత్తులు నిర్వహించారు. లెవెలింగ్ చేసి సమస్యను పరిష్కారించడం జరిగింది. ఈ విషయంలో పంచాయితీ కార్యదర్శి పెండ్ర అనిల్‌కుమార్ ప్రత్యేక చొరవ చూపారు. ఆయన కృషి, పట్టుదల పట్ల గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

## గోపాలపురంలో మంచినీటి పైపులైన్‌కు మరమ్మత్తులు

కామేపల్లి, ఆగస్టు 24 ప్రభాతవార్త:



కామేపల్లి గ్రామ పంచాయితీ పరిధిలోని గోపాలపురం గ్రామంలో మంచినీటి పైప్‌లైన్‌లకు సర్పంచ్ అజ్మీరా రాందాస్ నాయక్ ఆధ్వర్యంలో బుధవారం మరమ్మత్తులు పూర్తి చేశారు. అదే విధంగా అవెన్యూ ప్లాంటేషన్‌లో నాటిన మొక్కల సంరక్షణ కొరకు ట్రీగార్డ్స్‌ను ఏర్పాటు చేశారు. ఆయా కార్యక్రమాలలో పంచాయితీ కార్యదర్శి పెండ్ర అనిల్‌కుమార్, పంచాయితీ సిబ్బంది, ఎఫ్ఏ రమేష్, ఆశా కార్యకర్త కొర్రా నీలా, పంచాయతీ సిబ్బంది పెరుగు శ్రీను, అజ్మీర నవీన్, భక్తియా, తదితరులు పాల్గొన్నారు.



# నేరాలు-దారుణాలు

### 2500కేజీలు నల్లబెల్లం, 10కేజీలు పట్టిక స్వాధీనం

## నలుగురు వ్యక్తులపై కేసు నమోదు



బోనకల్, ఆగస్టు 24, ప్రభాతవార్త :

బోనకల్ చెక్‌పోస్ట్ వద్ద తనిఖీలు చేయగా అశోక్ లైలాండ్ దోస్త్ వాహనంలో గుడుంబా తయారీ చేయుటకు ఉపయోగించే 2500కేజీల నల్లబెల్లం, 10కేజీల పటికలతో పట్టుబడింది. ముగ్గురు నిందితులు పరారీలో ఉన్నారు. ఇట్టి వాహనం కొరకు పైలెట్‌గా ఉన్న 4వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారించగా వారు అందరూ కలిసి ఈ నేరంలో బాగస్తులు ఉన్నట్లు అంగీకరించారు. వీరి అందరిపై కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సీఐ నాగేశ్వరరావు తెలిపారు.

## ట్రాక్టర్ బోల్తా పడి రైతు మృతి



పెనుబల్లి, ఆగస్టు 24, ప్రభాతవార్త ::

మండలంలో ఓ రైతు ట్రాక్టర్‌తో తన పొలంకు పైపాటు చేస్తుండగా ప్రమాదం జరిగి మృతిచెందిన సంఘటన చోటు చేసుకుంది. వియం. బంజర్ పోలీస్‌లు తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని ఏరుగట్ల గ్రామానికి చెందిన చిట్టిమల్ల మొగిలి (46) అనే రైతు బుధవారం తన పత్తి పొలంలో పైపాటు చేస్తుండగా ప్రమాదవశాత్తూ ట్రాక్టర్ తిరగబడింది. స్థానికులు గుర్తించి పెనుబల్లి వైద్యశాలకు తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందాడు. వియం. బంజర్ పోలీస్‌లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలున్నారు. వియం. బంజర్ పోలీస్‌లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ముచ్చర్లలో త్రాగునీటి పైపులైన్లకు మరమ్మత్తులు

కామేపల్లి, ఆగస్టు 24 ప్రభాతవార్త:



కామేపల్లి మండలం ముచ్చర్ల పంచాయితీలో త్రాగునీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ తెలిపారు. పంచాయితీలో పలుచోట్ల దెబ్బతిన్న పైపులైన్ మరమ్మత్తు పనులను సిబ్బంది బుధవారం నిర్వహించారు. పారిశుద్ధ్య పనులను సర్పంచ్ లూసీ పరిశీలించారు. ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, స్వచ్ఛతను పాటించాలని కోరారు. తీసుకునేజాగ్రత్తలపైనే మన ఆరోగ్యం ఆధారపడి ఉంటుందని స్పష్టం చేశారు.






## మణుగూరు ఏరియా జీఎం వెంకటేశ్వరెడ్డిని కలిసిన ఏఐటీయూసీ నాయకులు

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు24 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా నూతన జీఎంగా ఇటీవల భాద్యతలు స్వీకరించిన జీ. వెంకటేశ్వరరెడ్డిని బుధవారం స్థానిక జీఎం కార్యాలయంలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) ఏరియా బ్రాంచి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రాంచి సెక్రటరీ వై. రాంగోపాల్, వైస్ ప్రెసిడెంట్ బి. వీరస్వామి, ట్రెజరర్ ఎంవీ రామనర్సయ్య, గోపిశెట్టి శివయ్య, ఎస్‌కే సుభానీ, ఆవుల నాగరాజు, డి.మల్లేష్, జి. రవి, సీహెచ్. నరేందర్, షకీల్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారమే ధ్యేయం

**-మణుగూరు ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు వి. ప్రభాకర్‌రావు**

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు24 :*



సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారమే యూనియన్ ధ్యేయమని తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం( టీబీజీకేఎస్) మణుగూరు ఏరియా బ్రాంచి ఉపాధ్యక్షులు వి. ప్రభాకర్‌రావు అన్నారు. ఆయన బుధవారం ఏరియాలోని పీకేఓసీ-2 విభాగం డోజర్ సెక్షన్‌ను కార్మికులను కలిసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు యూనియన్ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను వెంటనే ఏరియా జీఎం దృష్టికి తీసుకువెళ్లి వెంటనే పరిష్కారం అయ్యేలా చూస్తామన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన డోజర్ సెక్షన్ ఇంఛార్జుల పరిచయ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏరియా బ్రాంచి నాయకులు కోటా శ్రీనివాసరావు, కాపా శివాజి, సీహెచ్ అశోక్, భాస్కర్, ఇమామ్, వెంకట్రావ్, సత్యనారాయణ, కృష్ణ, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి పట్టివేత..ఇద్దరి అరెస్టు

*మణుగూరు క్రైమ్,ఆగస్టు 24 ప్రభాతవార్త:*

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండల కేంద్రంలో మంగళవారం సాయంత్రం పోలీసులు సిఐ. ముత్యం.రమేష్ ఆధ్వర్యంలో ఎస్సైలు రాజ్‌కుమార్,పురుషోత్తంలు వాహనాలు తనిఖీలు నిర్వహించారు. ఆ సమయంలో ఇద్దరు వ్యక్తులు ద్విచక్రవాహనంపై అనుమానస్పదంగా కనిపించగా వారిని అదుపులోకి తీసుకుని తనిఖీలు చేయగా వారి వద్ద 200గ్రాములు గంజాయి ఉన్నట్లు గుర్తించారు. యువకులు గత కొంత కాలంగా సీలేరు ప్రాంతం నుంచి అక్రమంగా తీసుకు వచ్చి మణుగూరు ప్రాంతంలోని యువకులకు అధిక లాభాలకు అమ్ముతున్నట్లు అంగీకరించారు. వారిద్దరిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించడం జరిగిందన్నారు. గంజాయిని సేవించినా,అమ్మినా కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ.ముత్యం రమేష్ తెలిపారు.

# కూలిన బస్టాండ్ ప్రహరీ గోడ

**-అధికారుల నిర్లక్ష్యం..ప్రజాధనం వృధా**

*మణుగూరు రూరల్,ఆగస్టు 24 ప్రభాతవార్త:*

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండల కేంద్రంలో రూ.70 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన సురక్షాబస్టాండ్,హద్దుగా ఉన్న ప్రహరీ గోడ నిర్మాణం జరిగి 5 నెలలు కూడ కాకముందే అధికారుల నిర్లక్ష్యం,ముందస్తూ ప్రణాళిక లేకపోవడంతో ప్రహరీగోడ కూలి పోయింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. సంబంధిత అధికారులు,కాంట్రాక్టర్‌తో మిలాఖత్ అయ్యి..పనుల్లో ముందస్తూ జాగ్రత్తలు పాటించకుండా ఇష్టారాజ్యంగా పాత డ్రైనేజీపై ఎటువంటి పునాదులు తవ్వకుండా సిమెంట్ బిళ్లలతో కూడిన ప్రహరీగోడను తాత్కాలికంగా నిర్మాణం చేపట్టారన్నారు. ఇటీవల కురుస్తున్న



వర్షాలకు మురుగునీటి ప్రవాహానికి డ్రైనేజీ కోతకు గురై ప్రహరీగోడ కూలింది. పలుమార్లు మున్సిపాలిటీ అధికారులకు,సంబంధిత ఏఈకి గోడ కూలే స్థితిలో ఉందని సమాచారం ఇచ్చిన పట్టించుకోలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. డ్రైనేజీకి ఆనుకొని ఇళ్లు ఉన్నాయని ప్రహరీగోడ కూలే సమయంలో ఎవరు లేకపోవడంతో ప్రాణాపాయం తప్పి ఒదన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కోట్ల రూపాయలు ఖర్చు చేసి అభివృద్ధి పనులు చేపడుతున్నా..కింది స్థాయి అధికారులు చేతివాటం ప్రదర్శించి,కాంట్రాక్టర్లతో కుమ్మకై పనులు పర్యావేక్షణ చేయకుండా సదరు కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించడం వల్లే ఇలా నిర్లక్ష్యంగా వ్యవహరించాడని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు,ప్రజాప్రతినిధులు స్పందించి నాణ్యత ప్రమాణాలతో కూడిన పర్మినెంట్‌గా బస్టాండ్‌కు ప్రహరీ గోడ నిర్మించాలని కోరుతున్నారు.



## నక్సలెంట్ వ్యవస్థ నిర్మూలించి..బంగారు భవిష్యత్తుకు పునాదులు వేద్దాం

**-మణుగూరు పోలీసులు సిఐ.ముత్యం రమేష్**

*మణుగూరు క్రైమ్,ఆగస్టు 24 ప్రభాతవార్త:*



అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతూ..ఏజెన్సీ ప్రాంతంలో నివసించే ప్రజల అభివృద్ధికి అడ్డుపడుతున్న నక్సలెంట్ వ్యవస్థను నిర్మూలించి..బంగారు భవిష్యత్తుకు పునాదులేద్దామని మణుగూరు పోలీసులు సిఐ.ముత్యం రమేష్, ఎస్సైలు రాజ్‌కుమార్,పురుషోత్తంలు అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు బుధవారం మణుగూరు మండల కేంద్రంలో మావోల వ్యవస్థను నిర్మూలిద్దాం, వారికి ఎవరైనా సహాయం చేసిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామ న్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సంచరిస్తున్న అజ్ఞాత దళ సభ్యులు, దళ నేతల వివరాలు పోలీసులకు సమాచారం అందిస్తే తగిన బహుమానం అందిస్తామని వివరాలు గోప్యంగా ఉంచుతామని పోస్టర్లను పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో పలు ప్రధాన రహదారుల్లో పోలీసులు ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు.

## సమాచారం మాకు..బహుమతి మీకు

**గ్రామల్లో పోలీసులు గోడలకు అంటించిన పోస్టర్లు**

*కరకగూడెం,ప్రభాతవార్త:*

ఆదివాసీ గ్రామలను అభివృద్ధి చేందకుండా అడ్డుకుంటున్న మావోయిస్టులను గ్రామాల్లోకి రాకుండా చూడాలని,ఒక వేళ వస్తే సమాచారం అందిచాలని కోరుతూ..కరకగూడెం పోలీసులు ఆదివాసీ గ్రామాల్లో పలు నక్సల్స్ దళనేతల ఫోటోలతో కూడిన పోస్టర్లను గ్రామాల్లో అంటించారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సంచరిస్తున్న మావోయిస్టుల ఫోటలను ముద్రించి పలు గ్రామల్లో గోడలకు అంటించారు.మావోయిస్టుల సమాచారం అందించిన వారిపేర్లు గోప్యంగా ఉంచి వారికి నగదు బహుమతి అందజేస్తామని పోలీసులు ప్రకటించారు.నక్సలైట్లు ఆదివాసీల పల్లెలను అభివృద్ధి చెందకుండా అడ్డు కుంటున్నారని,మావోయిస్టులకు ఎవరైనా సహాయ సహకారాలు అందిస్తే వారిపై చట్టరీత్య చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.పేదల కోసంపని చేస్తున్నట్లు ప్రకటనలు చేస్తున్న నక్సలైట్లు, పల్లెలు అభివృద్ధి చెందకుండా అడ్డుకున్నారని పోస్టర్లలో వివరించారు.



## సైబర్ నేరాలపై ప్రజలకు పూర్తిస్థాయి అవగాహన కల్పించాలి

**నేర సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ డా.వినీత్ జి**

*కొత్తగూడెంక్రైం ఆగస్టు 24 ప్రభాతవార్త*

జిల్లా ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు ఎస్పీ డా.వినీత్ జి. ఐపిఎస్ జిల్లాలోని పోలీస్ అధికారులతో బుధవారం నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డా.వినీత్.జి మాట్లాడుతూ కేసులు విచారణలో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదన్నారు. ప్రతి కేసులో సమగ్ర విచారణ చేపట్టి బాధితులకు న్యాయం చేకూరేలా పనిచేయాలని సూచించారు. ప్రస్తుత కాలంలో సైబర్ నేరగాళ్లు వివిధ రకాలుగా కొత్త కొత్త మోసాలకు పాల్పడుతూ అమాయకపు ప్రజల నగదును సునాయాసంగా దోచుకుంటున్నారన్నారు. జిల్లా ప్రజలందరికీ సైబర్ నేరాల బారిన పడకుండా నిత్యం అవగాహనా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఎవరైనా సైబర్ నేరం బారినపడి నగదును కోల్పోయిన వెంటనే టోల్‌ఫ్రీ నెంబర్ 1930కు వెంటనే ఫోన్ చేసి సమాచారం అందించే విధంగా అవగాహన కల్పించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ నేరస్తులకు శిక్షలు పడేలా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. అక్రమంగా గంజాయి రవాణా చేసే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారిపై కేసులు నమోదు చేసి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీసు స్టేషన్లలో గంజాయ్ హాట్‌స్పాట్‌ను నిరంతరం తనిఖీ చేస్తూ యువతకు కౌన్సిలింగ్ ఏర్పాటు చేయాలన్నారు. బ్లూకోల్ట్స్, పెట్రోలింగ్ సిబ్బంది తమకు కేటాయించిన విధులను ఖచ్చితంగా పాటించేలా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలన్నారు. నేరాల నియంత్రణలో, చేధనలో సీసీ కెమెరాల ప్రాముఖ్యతను ప్రజలకు తెలియజేసి నైనుసైతం కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ప్రతీ ప్రదేశంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకునే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలనానరు. 5ఎస్ విధానంలో భాగంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఫైళ్లను క్రమపద్ధతిలో అమర్చుకోవాలని సూచించారు. అనంతరం వర్టికల్ విభాగాలలో అత్యున్నత ప్రతిభ చూపిన పోలీస్ అధికారులకు సిబ్బందికి ప్రశంసాపత్రాలు అందజేశారు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ కె.ఆర్.కె. ప్రసాద్, భద్రాచలం ఏఎస్పీ రోహిత్‌రాజ్, కొత్తగూడెం డీఎస్పీ జి.వెంకటేశ్వ రబాబు, ఇల్లెందు డీఎస్పీ రమణమూర్తి, పాల్వంచ ఇంఛార్జి డీఎస్పీ సత్యనారాయణ, డీసీఆర్బీ డీఎస్పీ నందీరామ్, ఇన్‌స్పెక్టర్ ఉపేందర్ పాల్గొన్నారు.

# ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేయాలి: డిఇఓ



**మధిర,ఆగస్టు 24, ప్రభాతవార్త :**
జిల్లా విద్యాశాఖాధికారి యాదయ్య బుధవారం మండలంలో వివిధ పాఠశాలలన్ని తనిఖీ చేశారు. మండల విద్యాశాఖాధికారి వై ప్రభాకర్‌తో కలిసి ఆయన తొలుత చిలుకూరు ఉన్నత పాఠశాలకు వెళ్ళిన ఆయన 10వ తరగతి విద్యార్థుల గదిలోకి వెళ్ళి విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి సమాచారాన్ని తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు ప్రభుత్వం ద్వారా అందిన ఆట పుస్తకాలు మధ్యాహ్న భోజనం యూనిఫామ్స్ తరగతిప్రజల్లో విద్యాబోదన పై హెచ్ఎం ఊట్ల శంకర్రావును వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మధ్యాహ్న భోజనంను పరిశీలించారు. అనంతరం దెందుకూరు ఉన్నత పాఠశాలకు వెళ్ళిన ఆయన అక్కడ తరగతి గదిలో విద్యార్థులతో మాట్లాడారు. హెచ్ఎం కొండపల్లి నారాయణను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో ఉత్తమ ప్రతిభను కనబరిచి ఐఐటీలో సీటు సాధించిన విద్యార్థికి బహుమతులను అందజేశారు. అలాగే ఇటీవల నిర్వహించిన ఫ్రీడమ్ కప్పు క్రీడలలో విజేతగా నిలిచిన విద్యార్థులను ఆయన అభినందించారు. అనంతరం జ్యోతిబాపూలే రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించిన ఆయన విద్యార్థులకు చదువుతున్న మెనూ విద్యాబోదనలపై వివరాలు అడిగితెలుసుకుని స్వయంగా తరగతి గదులలోకి వెళ్ళి విద్యార్థుల నుండి ప్రశ్నలతో పాటు సమాధానం రాబట్టారు. ఈ క్రమంలో మెనూ పరిశీలించిన ఆయన వసతి గృహ ప్రాంగణంతో పాటు విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై సంతృప్తి వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాలలో ఆయన మాట్లాడుతూ.... విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న తోడ్పాటును పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకుని అత్యుత్తమ ఫలితాలను సాదించి ఐఐటీలతో పాటు ఇతర ఉన్నత చదువుల్లో ప్రవేశం పొందాల రాణి విద్యార్థులకు సూచించారు. అలాగే ప్రతి ఏడాదిలాగే మెరుగైన పలితాలను సాదించే దిశగా ప్రణాళికయుతమైన విద్యాబోదన చర్యలను చేపట్టాలని పాఠశాల హెచ్ఎంలకు ఉపాద్యాయులకు ఆయన సూచించారు. పలు పాఠశాలల్లో ఉతనతమ ప్రతిభ ప్రదర్శించి ఐఐటీలలో సీట్లు సాధించిన విద్యార్థులకు ఆయన అందజేసి అభినందించారు.

# వచ్చేనెలలో చింతకానికి చంద్రబాబు

## డాక్టర్ వాసిరెడ్డి రామనాథం

**మధిర, ఆగస్టు 24, ప్రభాతవార్త :**
జిల్లాలో నెలకొన్న సమస్యలతో పాటు ప్రభుత్వం ఇచ్చిన హామీ అంశాలపై మరో మారు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళనున్నట్లు తేదేపా రాష్ట్ర ఉపాద్యక్షులు డా॥ వాసిరెడినడ రామనాథం బుధవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర టీడీపీ అద్యక్షులు బక్కని నర్సింహులు అద్యక్షతన ఎన్టీఆర్ భవన్‌లో జరిగిన అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జీల సమావేశంలో సహచర ఇన్‌చార్జీలతో కలిసి వాసిరెడ్డి చర్చలలో పాల్గొన్నారు. పార్టీ సభ్యత్వ నమోదులో రాష్ట్రంలో నేటికి రెండవ స్థానంలో



ఉన్నందుకు మధిర నియోజకవర్గ టీడీపీ శ్రేణులకు బక్కని నర్సింహులు అభినందనలు తెలిపారు. సమావేశంలో ప్రధాన సమస్యలను వివరించుతూ ప్రభుత్వ ముఖ్య హామీలైన సీతారామ ప్రాజెక్టును త్వరగా పూర్తి గావించాలని మధిర నియోజకవర్గ ప్రజల డిమాండ్స్ అయిన రెవిన్యూ డివిజన్‌ను ఏర్పాటు చేయాలని మధిర సబ్ కోర్టును మంజూరు చేయడంతో పాటు నూతన భవన నిర్మాణాన్ని తొలగిన పూర్తి చేయాలని తదితర విషయాలను తీర్మానాలలో పేర్కొన్నారు. సెప్టెంబర్ నెలలో పార్టీ జాతీయ అద్యక్షులు నారా చంద్రబాబునాయుడు మధిరనియోజకవర్గం చింతకాని మండలం పాతర్లపాడులో పర్యటించనున్నారని, ఈ క్రమంలో జిల్లా సమస్యలను రాష్ట్రప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి తగిన కృషి చేయాలని అద్యక్షులు నర్సింహులు కోరారు.

## ఏజీపీని సన్మానించిన మిత్రులు



**మధిర, ఆగస్టు 24, ప్రభాతవార్త :**
మధిర కోర్టు పరిధిలో ప్రభుత్వ కేసులను వాదించేందుకు గాను ఏజీపీగా నియమిదులైదేవరపల్లి సుబ్రహ్మణ్యాన్ని బుధవారం ఆయన మిత్రులు ఘనంగా సన్మానించారు. న్యాయవాది వృత్తిలో అంతులంచెలు ఎదుగుతూ తమ మిత్రుడు ఏజీపీగా నియమితులు కావడం పట్ల ఆత్మీయ అభినందనలు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్నేహితులు దోసపాటి విజయ్‌కుమార్, జ్ఞానేశ్వరాచారి, పవన్, వేముల సతీష్, శేషు, అజీం నాయకర్, రామాంజనేయులు, యాదగిరి, ఆదిమూలం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## వీఆర్‌ఏలకు ఉద్యోగ భద్రత కల్పించాలి

**దుగ్గొండి, ఆగస్టు 24, ప్రభాతవార్త**
వీఆర్‌ఏలకు ఉద్యోగ భద్రత కల్పించి ఆదుకోవాలని వీఆర్‌ఏల సంఘం మండల శాఖ అధ్యక్షుడు తాళ్ల సారయ్య అన్నారు. మండల కేంద్రం బుదవారం నాటికి నిరవదిక సమ్మె 31వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 31 రోజుల నుండి నిరవదిక సమ్మె చేస్తున్న పాలకులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. అర్హులైన వారికి పదోన్నతులు కల్పించాలన్నారు. చాలిచాలని వేతనాలతో అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. శాశ్వత ఉద్యోగ భద్రత కల్పించి ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పర్లపల్లి రవీందర్, గై నాగరాజు, సుద్దపల్లి రాజు, పైడయ్య, సదానందం, మురళి, కుమారస్వామి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పొదుపు చేయడం అలవర్చుకోవాలి

**దుగ్గొండి, ఆగస్టు 24, ప్రభాతవార్త**
నెలలో సంపాదించిన సంపాదనను ఒక రోజు పొదుపు చేసుకుంటే వృద్దాప్యంలో ఆనందంగా జీవించవచ్చునని డీసీసీ బ్యాంక్ మేనేజర్ నరేందర్ న్నారు. మండలంలోని శివాజీనగర్, వెంకటాపురం గ్రామంలో వరంగల్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు నర్సంపేట బ్రాంచి ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమి ఉన్న ప్రతి ఒక్కర సభ్యత్వం తీసుకొనితక్కువ వడ్డీతో రుణాలను పొందాలన్నారు. అనంతరం రుణాలు డిపాజిట్లు బ్యాంకు సేవలు కళా బృందం మ్యాజిక్ షో రూపంలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సొసైటి చైర్మన్లు ఊరటి మైపాల్‌రెడ్డి, సుకినె రాజేశ్వర్‌రావు, సీఈవో రాజయ్య, బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్, శోభన్ బాబు, శివ, ఓంకార్, సుధాకర్, రంగయ్య, నాంపెల్లి సుధాకర్, జంగిలి రవి, శ్రీనివాస్, రమేష్ తదితరులు ఉన్నారు.




## మహాదేవపురంలో క్రీడా ప్రాంగణం ప్రారంభం



**మధిర,ఆగస్టు 24, ప్రభాతవార్త :**
మండల పరిధిలోని మహాదేవపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామీణ క్రీడా మైదానాన్ని బుధవారం జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామంలో క్రీడా ప్రాంగణం ఉండాలన్న ఉద్దేశ్యంతో రాష్ట్ర వ్యాప్తంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేసిందన్నారు. గ్రామీణ ప్రాంతంలో ఉన్న విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు ఈ ప్రాంగణాలు దోహదపడతాయని అన్నారు. గ్రామంలో ఏర్పాటు చేసినటువంటి క్రీడా ప్రాంగణాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, టీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అధికారులు, విద్యార్థులు,ప్రముఖులు హాజరైయ్యారు.

## క్షేత్రస్థాయి ప్రదర్శన



**బోనకల్, ఆగస్టు 24, ప్రభాతవార్త :**
బోనకల్ మండలం రాయన్నపేటగ్రామంలో వరి విత్తనాలను నేరుగా దమ్ములో వెదజల్లే పద్ధతిపై వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈవో) నాగినేని నాగసాయి క్షేత్రప్రదర్శన బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు ఈ పద్దతి యొక్క ఉపయోగాలను వివరించారు. ఈ వెదజల్లే పద్ధతిలో సాగు చేయడం వలన కూలీ, నారు ఖర్చు, సమయాన్ని అధిగమించవచ్చున్నారు. ఈ పద్ధతిలో కేవలం 8 నుండి 10కేజీల విత్తనం సరిపోతుంది. ఈ విధానంలో విత్తన ఖర్చు తగ్గించవచ్చున్నారు. ఈ విధానంలో సాగు చేయడం ద్వారా రైతులకు నారుమడికి అయ్యే ఖర్చు తగ్గుతుంది. నీటి వినియోగాన్ని 30-35శాతాన్ని తగ్గించవచ్చుని, 10 నుంచి 15రోజుల ముందుగా కోతకు వస్తుంది. సుమారు ఎకరానికి రూ. 6వేల నుండి 8వేల వరకు ఖర్చు ఆదా అవుతందన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు తూము రోశయ్య తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం

**మధిర, ఆగస్టు 24, ప్రభాతవార్త :**





బోనకల్ మండల పరిషత్ కార్యాలయంలో పలు అభివృద్ధి కార్యక్రమాలపై ఎంపీడీవో వేణుమాదవ్ అద్యక్షతన సమావేశం నిర్వహించారు. ఉపాధి హామీ పనులపై ఫీల్డ్ అసిస్టెంట్లు,గ్రామ పంచాయితీ కార్యదర్శులతో గ్రామాల్లో జరుగుతుననన ప్లాంటేషన్,పల్లె ప్రకృతి వనాలు, నర్సరీల నిర్వహణ,సీజనల్ వ్యాధులపై డెంగ్యూ, మలేరియా లాంటి నివారణకు దోమలు వ్యాప్తి చెందకుండా గ్రామంలో తీసుకోవాల్సిన చర్యలను ఈ సమావేశంలో ఎంపీడీవో తెలిపారు.




# సింగరేణిలో నియామక ప్రక్రియను త్వరితగతిన పూర్తిచేయాలి

## రివ్యూమీటింగ్‌లో డైరెక్టర్ (పా) ఎస్.చంద్రశేఖర్

కొత్తగూడెంసింగరేణి ఆగష్టు 24 ప్రభాతవార్త

సింగరేణి డైరెక్టర్ (పా)గా నియమితులైన ఎస్.చంద్రశేఖర్‌కు కార్పొరేటర్ పర్సనల్ డిపార్ట్‌మెంట్ జీఎంలు, ఇతర అధికారులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం డైరెక్టర్ (ఓ.పి) ఛాంబర్‌లో కార్పొరేట్ పర్సనల్ డిపార్ట్‌మెంట్ జి.ఎం.లు, అధికారులతో నిర్వహించిన రివ్యూ మీటింగ్‌లో సింగరేణి డైరెక్టర్ (పా) ఎస్.చంద్రశేఖర్ కార్మికులకు సంబంధించిన పలు కంపెనీ విషయాలపై, సమస్యలపై చర్చించి అధికారులకు తగిన సూచనలు చేశారు. ముఖ్యంగా సింగరేణిలో ఇప్పటికే ఓపెన్ పత్రికా ప్రకటన ద్వారా



దరఖాస్తులు స్వీకరించిన వివిధ క్యాటగిరీలకు సంబంధించిన నియామక ప్రక్రియను త్వరగా తగిన ఏర్పాట్లుఉ చేసి నియామక ప్రక్రియను చేపట్టాలని, రిక్రూట్‌మెంట్ అధికారులను ఆదేశించారు. సింగరేణి ఉద్యోగుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించటానికై అన్ని ఏరియాల్లో చర్యలు తీసుకోవాలని జనరల్ మేనేజర్లకు జారీ చేయాలని అధికారులకు సూచించారు. కోవిడ్ కారణంగా ప్రమాదవశాత్తు ఉద్యోగి చనిపోతే సింగరేణి యాజమాన్యం కాంపెన్షేషన్ చెల్లించే విధంగా తగిన ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిఎం. పర్సనల్ ఎ.ఆనందరావు, కె.బసవయ్య, ఎ.కుమార్‌రెడ్డి, చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ శశిధర్‌రాజు, ఏ.జి.ఎం.పర్సనల్ బి.ఆర్.దీక్షితులు, బి.హనుమంతరావు, డి.జి.ఎం పర్సనల్ కవితానాయుడు, కె.శ్రీనివాస్, ధనపాల్ శ్రీనివాసు, జి.వి.కిరణ్, ఏ.జే.ఎం.మురళీధరరావు, ఇతర పర్సనల్ అధికారులు పాల్గొన్నారు.



# అర్హులైన వరద బాధితుల ఖాతాలోకి ఆర్థిక సాయం జమ చేస్తాం

భద్రాచలం ప్రభాతవార్త :



గోదావరి వరదలకు నష్టపోయిన వరద బాధిత కుటుంబాలకు రూ.10,000ను ప్రభుత్వం ఆర్థిక సహాయంగా ప్రకటించింది, దీనిపై భద్రాచలం తహసీల్దార్ శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ మండలంలో 1431 కుటుంబాలుగా అధికారులు గుర్తించడం జరిగిందని, గోదావరి వరద బాధిత కుటుంబాలు అర్హులుగా ఉన్నవారందరికి డబ్బులను వారివారి బ్యాంకు ఖాతాలలో జామ చేయడం జరిగిందని, దీనిలో 183 మంది బ్యాంకు ఖాతా వివరాలు తప్పు వలన ఆ 183 మందివి మాత్రమే పెండింగ్ ఉన్నాయని ఉన్నతాధికారులని పంపించడం జరుగుతుందని వారికి మరో 5 లేదా 6 రోజుల్లో బ్యాంకు ఖాతాలలో పంపిచడం జరుగుతుందని తహసీల్దార్ తెలిపారు. ఒకే ఇంట్లో ఇంటి ఓనర్‌ను మాత్రమే అర్హులుగా ఉంటారని అద్దెలకు ఉన్నవారికి కూడా వర్తించదని ఇంట్లో ఒకరికి మాత్రమే వర్తిస్తుందని తహసీల్తార్ శ్రీనివాస్ యాదవ్ అన్నారు.

# ముంపు బాధితులకు జడ్పిటిసి నిత్యావసరాలు పంపిణీ

బూర్గంపహాడ్ ప్రభాతవార్త :

గోదావరి వరదల్లో నష్టపోయిన ప్రతి ఒక్కరికి ఆపన్నహస్తం అందిచాల్సిన అవసరం ఎంతైనా ఉందని బూర్గంపహాడ్ మండల జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత అన్నారు. బుధవారం సారపాక పట్టణంలోని బస్వప్పక్యాంప్, గాంధీనగర్, భాస్కర్‌నగర్ ఏరియాలలో రాజ్యసభ సభ్యులు బండి పార్ధసారధి రెడ్డి సహకారంతో, భద్రాద్రికొత్తగూడెం జిల్లా టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఆదేశాలతో గోదావరి ముంపు ప్రాంత ప్రజలకు బియ్యం, నిత్యవసర సరుకులను పంపిణీ చేసారు. అనంతరం టిఆర్ఎస్ పార్టీ నాయకులు పలువురు మాట్లాడుతూ గతంలో వరదలు వచ్చినప్పుడు ఏ ముఖ్యమంత్రి కూడా ముంపు ప్రాంతాలలో పరిశీలించడానికి రాలేదని, సీఎం కేసీఆర్ వాతావరణం అనుకూలించకపోయినప్పటికీ రోడ్డు మార్గాన వందలాది కిలోమీటర్లు ప్రయాణించి గోదావరి వరద బాధితులను భద్రాచలం వచ్చి పరామర్శించారని వారు తెలిపారు. సుమారు 1000 కోట్ల రూపాయలతో ఎత్తయిన ప్రదేశంలో కాలనీలు ప్రభుత్వం నిర్మించి ఇస్తానని అన్నారు.



గోదావరి ముంపునకు గురైన ప్రతి ఇంటికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం వారి అకౌంట్లో నగదును జమ చేయడం జరిగిందన్నారు. రెండు నెలల పాటు 25 కిలోల బియ్యం పలు రకాల నిత్యవసర వస్తువులను ప్రభుత్వం తరపున అందజేయడం జరిగిందని అన్నారు. కార్యక్రమంలో బూర్గంపాడు మండల టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గోపిరెడ్డి రమణారెడ్డి, సొసైటీ చైర్మన్ బిక్కిసాని శ్రీనివాసరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ జలగంజగదీష్, నాయకులు కొనకంచి శ్రీను, గోనె దారుక్, మోహన్‌రావు, బాలుశ్రీహరి, తిరుపతి ఏసోబు, గోనెల నాని, మర్రి సాండిరెడ్డి, గుల్ మహమ్మద్, చల్లకోటి పూర్ణచందర్, కామిరెడ్డి రామకొండరెడ్డి, బిట్రా సాయిబాబు, అరుణ్ ప్రసాద్, కనకాచారి, భూక్య శ్రీను, పంగి సురేష్, బానోత్ కృష్ణ, రంజిత్, చిరంజీవి, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ ప్రతిభ ప్రోత్సాహకానికి ఎంపికైన దుమ్ముగూడెం కళాశాల విద్యార్థులు

దుమ్ముగూడెం ప్రభాతవార్త :





దుమ్ముగూడెం జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదివిన విధ్యార్థులు తమ ప్రతిభను చాటి మరోసారి పైచేయి సాధించారు కేంద్రప్రభుత్వం ప్రతీ సంవత్సరం ఇంటర్‌మీడియట్ నందు అత్యధిక మార్కులు సాధించి ప్రతిభ చూపిన విధ్యార్థులకు నేషనల్ మెరిట్ స్కాలర్‌షిప్‌లను ప్రకటిస్తుంది అందులో భాగంగా 2021-2022 విధ్యాసంవత్సరంలో దుమ్ముగూడెం జూనియర్ కళాశాలలోని ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో అత్యదిక మార్కులు సాధించిన ముగ్గురు విధ్యార్థులను ఈ స్కాలర్‌షిప్‌కు ఎంపిక చేశారు ఎంపికచేసిన విధ్యార్థులకు డిగ్రీ నందు సంవత్సరానికి రూ॥ 10,000 ల చొప్పున మూడు సంవత్సరాల పాటు రూ॥ 30,000 లు పోస్ట్ గ్రాడ్యుయేషన్ నందు సంవత్సరానికి రూ॥ 20,000 చొప్పున రెండు సంవత్సరాలకు రూ॥ 40,000 మొత్తం 70 వేల రూపాయలను స్కాలర్‌షిప్‌గా ఆ విధ్యార్థులు అందుకోనున్నారు. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో దీపిక 943 మార్కులు రామినేని యశ్విత 942 మార్కులు యడ్ల గాయత్రి 929 మార్కులు సాధించి ఈ మెరిట్ స్కాలర్‌షిప్ కు అర్హులుగా ఎంపికయ్యారు దుమ్ముగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి ముగ్గురు విధ్యార్థులు ఈ స్కాలర్‌షిప్ కు ఎంపిక కావటం పట్ల కళాశాల ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు అధ్యాపకులు ఆ విధ్యార్థులను అభినందించారు దుమ్ముగూడెం కళాశాలలో మంచి విధ్యాబోధన ఇంగ్లీష్ మరియు తెలుగు మీడియం నందు అనుభవం కలిగిన అధ్యాపకులచే నిరంతర పర్యవేక్షణలో అద్భుత ఫలితాలను విధ్యార్థులు సాధిస్తున్నారని సిబ్బంది తెలిపారు.



# ఈనెల 29న జరిగే కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయండి

## -సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా

## -జిల్లా కార్యదరి కెచ్చెల రంగారెడ్డి

చర్ల ప్రభాతవార్త :

ఈనెల 29న జరిగే కలెక్టరేట్ ముట్టడిని విజయవంతం చెయాలని సిపిఐ ఎంఎల్ పార్టీ జిల్లా కార్యదర్శి కెచ్చుల రంగారెడ్డి పిలుపు నిచ్చారు. కామ్రేడ్ డివికే భవన్‌లో బుధవారం ఎంఎల్ ప్రజాపంథా ముఖ్యకార్యకర్తల సమావేశం పాలెం చుక్కయ్య అధ్యక్షతన జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బీజెపి పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజా వ్యతిరేక విధానాలు అమలు చేస్తుందని అన్నారు. సామాన్యులపై పెనుభారాలు మోపుతూ పెట్రోల్, డిజిల్, గ్యాస్, నిత్యవసర సరుకుల ధరలు విపరీతంగా పెంచారని




అన్నారు. దేశాన్ని, దేశ సంపదను బిజెపి ప్రభుత్వం స్వదేశి విదేశి కార్పోరేట్ సంస్థలకు అమ్మేస్తుందని మండిపడ్డారు. మోడి చెపేకప అచ్చేదిన్ ఏమోగాని పేదలు చచ్చేదిన్ వచ్చిందని అన్నారు. మోడి ప్రభుత్వం అవలంబిస్తున్న తప్పుడు విధానాలను ఎంఎల్ ప్రజాపంథా తీవ్రంగా వ్యతిరేకిస్తోందని అన్నారు. పెరిగిన పెట్రోల్, డీజిల్, గ్యాస్, నిత్యవసర సరుకుల ధరలు తగ్గించాలని, నిత్యావసరాలపై జియస్‌టిని రద్దు చేయాలని చిన్న పరిశ్రమలు, వ్యవసాయ రంగాన్ని ఆదుకోవాలని, బస్ చార్జీలను, విద్యుత్ చార్జీలను తగ్గించాలని, విద్యుత్ చట్టాలపై పునరాలోచించాలి అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. సమస్యలపై పరిష్కారం కోసం ప్రజాపంథా రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 29న కలెక్టరేట్‌ల ముట్టడికి పిలుపునిచ్చిందని, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. సమావేశంలో ప్రజాపంథా చర్ల మండల నాయకులు కొండా చరణ్, లంకా వెంకట్, ముసలి సతీష్, రేగా ఆంద్రయ్య, పాముల సాంబ శివ తదితరులు పాల్గొన్నారు.

# బండిసంజయ్ అక్రమ అరెస్ట్‌కు బిజేపీ నిరసన దీక్ష



పాల్వంచటౌన్ ఆగస్టు 24 ప్రభాతవార్త

బిజేపీ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ చేస్తున్న ప్రజా సంగ్రామ యాత్రను అడ్డుకొని అక్రమంగా ఆయన్ను అరెస్టు చేసిన దానికి నిరసనగా బుధవారం బిజేపీ పిలుపుమేరకు భద్రాద్రికొత్తగూడెం జిల్లా పాల్వంచలోని అంబేద్కర్ సెంటర్‌లో 11 నుండి 12 గంటల వరకు అబేద్కర్ విగ్రహం వద్ద బిజేపీ పార్టీ ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలు పెట్టుకొని, ప్లేకార్డులు పట్టుకొని నిరసన దీక్ష చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బిజేపీ పార్టీ అధికార ప్రతినిధి పొనిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బిజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అన్ని అనుమతులతో శాంతియుతంగా ప్రజల సమస్యల కొరకు చేస్తున్న ప్రజా సంగ్రామ యాత్రను అడ్డుకొని అక్రమంగా అరెస్ట్ చెయ్యడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. బండి సంజయ్ చేస్తున్న యాత్రకు ప్రజల నుండి విశేష స్పందన వస్తుంటే చూసి ఓర్వలేక ప్రభుత్వం తన అధికారాన్ని అడ్డుపెట్టుకొని అక్రమ అరెస్టులు, భౌతిక దాడులకు పాల్పడుతుందని అన్నారు. కేసీఆర్ కుటుంబసభ్యులు చేసిన అవినీతి బయటపడుతుండటంతో ఆ విషయాలు ప్రజలకు ఎక్కడ తెలుస్తాయో అని ఆ విషయం పక్కదారి పట్టించటానికి కేసీఆర్ ఉద్దేశ్యపూర్వకంగా ప్రజా సంగ్రామ యాత్రపై సంజయ్‌పై, బిజేపీ నాయకులు, కార్యకర్తలపై దాడులు చేయిస్తున్నారని విమర్శించారు. రాబోవు రోజుల్లో తెలంగాణలో ఖచ్చితంగా కాషాయం జెండా ఎగురుతుందని బిజేపీ అధికారంలోకి వస్తుందని అన్నారు. కేసీఆర్ ఎన్ని నిర్బంధాలు పెట్టిన మరెన్ని దాడులు చేసినా బిజేపీ ప్రజల కోసం పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ బిజేపీ పట్టణ ఉపాధ్యక్షుడు సర్దార్ సురేష్, గిరిజన మోర్చా జిల్లా కార్యదర్శి మాలోత్ ప్రశాంత్‌నాయక్, యువమోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మాదారపు లక్ష్మణ్, బత్తుల వెంకటేశ్వర్లు, బుదే గిరి, సోందుసాహెబ్, రుద్ర, అజ్మీర రాము, చిట్టిబాబు, గాలి సీతారాములు, రమేష్, నరేందర్, ఖయ్యూమ్, రామినాయుడు, కిట్టు, సురేష్, సత్యం తదితరులు పాల్గొన్నారు.




## రాజకీయ విలువలకు నిదర్శనం సిద్ధి వెంకటేశ్వర్లు

### సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్‌పాషా

కొత్తగూడెంటౌన్ ఆగస్టు 24 ప్రభాతవార్త



ప్రజా సమస్యల పరిష్కారం, పేదల అభ్యున్నతి కోసం నిరంతరం పాటుపడిన అమరుల ఆశయాల సాధనకు నేటితరం నాయకులు, కార్యకర్తలు పునరంకితం కావాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్‌పాషా పిలుపునిచ్చారు. సిపిఐ ఉమ్మడి ఖమ్మంజిల్లా మాజీ కార్యదర్శి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి సిద్ధి వెంకటేశ్వర్లు సంస్మరణ సభ బుధవారం శేషగిరిభవన్‌లో జరిగింది. సిద్ధి వెంకటేశ్వర్లు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటైన సంస్మరణ సభలో సాబీర్ మాట్లాడుతూ సిద్ధి వెంకటేశ్వర్లు నిబద్ధత కలిగిన, విలువలతో కూడిన జీవితాన్ని గడిపారని, ఉమ్మడి ఖమ్మం జిల్లా పార్టీ కార్యదర్శిగా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా ప్రజలకు, కార్మిక వర్గానికి ఎనలేని సేవలందించారన్నారు. ఉమ్మడి జిల్లాలో పార్టీ విస్తరణకు ఆయన చేసిన కృషి మరువలేనిదన్నారు. పాల్వంచ, బూర్గంపాడు, భద్రాచలం ప్రాంతాల్లో అనేక భూపోరాటాలకు నాయకత్వం వహించి పేదలకు భూమి పంచిన ఘనత సిద్ధికే దక్కుతుందన్నారు. ప్రజా, కార్మికోద్యమాలను ముందుకు తీసుకెళ్లడంలో చురుకైన పాత్ర పోషించేవాడని, ఇలాంటి ఉద్యమ నేతను కోల్పోయామని అన్నారు. ప్రజా, కార్మిక, రైతు ఉద్యమాలను ముందుకు తీసుకెళ్లిన సిద్ధి వెంకటేశ్వర్లు ఆశయాలను నెరవేర్చాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. సభలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బందెల నర్సయ్య, గుత్తుల సత్యనారాయన, వై.శ్రీనివాసరెడ్డి, చంద్రగిరి శ్రీనివాసరావు, సలిగంటి శ్రీనివాస్, మండలాల కార్యదర్శులు భూక్యా దస్రు, వాసిరెడ్డి మురళి, జిల్లా సమితి సభ్యులు కంచర్ల జమలయ్య, కొమారి హన్మంతరావు, కె.రత్నకుమారి పాల్గొన్నారు.

## పాల్వంచ ఇన్‌ఛార్జి డీఎస్పీగా బాధ్యతలు తీసుకున్న సత్యనారాయణ

పాల్వంచక్రైం ఆగస్టు 24 ప్రభాతవార్త



భద్రాద్రికొత్తగూడెం జిల్లా పాల్వంచ ఇంఛార్జి డీఎస్పీగా తాళ్లపల్లి సత్యనారాయణ బుధవారం బాధ్యతలు తీసుకున్నారు. గతంలో పాల్వంచ పట్టణ ఎస్సై, సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌గా సమర్ధవంతంగా బాధ్యతలు నిర్వహించారు. ఇటీవలే పాల్వంచ సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌గా బదిలీ అయిన టి.సత్యనారాయణ మరల పాల్వంచ ఇన్‌ఛార్జి డీఎస్పీగా బాధ్యతలు తీసుకోవడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా స్థానిక పోలీసు సిబ్బంది డీఎస్పీ సత్యనారాయణకు శుభాకాంక్షలు తెలిపారు.

## జయమ్మ కాలనీలో పోలీసుల కార్డన్‌సెర్చ్

పాల్వంచక్రైం ఆగస్టు 24 ప్రభాతవార్త



పాల్వంచ పట్టణంలోని జయమ్మకాలనీ లో పోలీసులు కార్డన్ సెర్చ్ నిర్వహించారు. సరైన పత్రాలు లేని 60 ద్విచక్రవాహనాలు, 10 ఆటోలు, 4 ట్రాక్టర్లు, ఒక లారీని సీజ్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా పాల్వంచ పట్టణ ఎస్.ఐ. నరేష్ మాట్లాడుతూ మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని, యువత గంజాయి, నిషేదిత గుట్కాలకు బానిసలు కాకూడదని ప్రజలకు అవగాహన కల్పించారు. నేను సైతం ప్రోగ్రాం ద్వారా స్వచ్ఛందంగా సి.సి. కెమెరాలు పెట్టుకుంటామని తెలిపిన కాలనీవాసులను ఎస్.ఐ. నరేష్ అభినందించారు.

## వినాయక పందిరి ప్రారంభించిన ఎంపిటీసీ

చుంచుపల్లి ఆగస్టు 24 ప్రభాతవార్త

విజయాలనిచ్చే విఘ్నేశ్వరుడు వినాయకచవితి పండుగ సందర్భంగా ముందుగా బుధవారం శ్రీనగర్‌లో పందిరి వేయడానికి ముహూర్తం నిర్ణయించారు. ఈ కార్యక్రమాన్ని ఎంపిటీసీల సంఘం జిల్లా అధ్యక్షురాలు కొల్లు పద్మ, సీనియర్ ఎంపిటీసీ దంపతులు కుంకుమ పసుపులతో పూజ చేసి కొబ్బరికాయలు కొట్టి పందిరి వేయటం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పూనెం నాగేశ్వరరావు, విఘ్నేశ్వర విగ్రహ దాత శ్రీనగర్ గ్రామవాసి నిరంజన్, లావణ్య దంపతులు, కమిటీ సభ్యులు కుమార్, జంగం రమేష్, శ్రీను, సచ్చేంద్ర, గ్రామస్తులు చారి, వెంకటేశ్వరరావు రవి, తదితరులు పాల్గొన్నారు.



## ఐఐటీలో సీటు సాధించిన విద్యార్థులను అభినందించిన కలెక్టర్

కొత్తగూడెం ప్రభాతవార్త :



ఇటీవల విడుదలైన బాసర ఐఐటీ ఎంపిక జాబితాలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుండి సీటు సాధించిన విద్యార్థినీ విద్యార్థులను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పిల్లలు కొత్తచోటుకు వెళ్ళినప్పుడు అక్కడ కొత్త స్నేహాలు ఏర్పరచుకొని వారినుండి తెలియని విషయాలు తెలుసుకుని కేవలం చదువుల్లోనే కాకుండా అనేక సహపాఠ్య కార్యక్రమాలలో కూడా పరిజ్ఞానాన్ని పెంచుకుని మంచి విజయాలను సాధించాలని తెలిపారు. తల్లిదండ్రులు మీద బెంగతో కొత్త చోటులో ఉండలేమని సౌకర్యాలు బాగోలేదని ఇటువంటి చిన్న చిన్న వంకలతో చేతికి వచ్చిన మంచి అవకాశాన్ని వదులుకోవద్దని తెలిపారు. జిల్లాలో 20 మంది విద్యార్థులకు బాసర ఐఐటీలో సీటు రావడం పట్ల కలెక్టర్ ఆనందం వ్యక్తం చేశారు. విద్యార్థులను సరియైన పద్ధతిలో మార్గనిర్దేశకత్వం చేసిన ఆయా పాఠశాల ఉపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ జిల్లాపరిషత్తు బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పద్మలత, జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల పాండురంగాపురంఉపాధ్యాయులు రమ, ప్రభుత్వ ఉన్నత పాఠశాల మేదరబస్తి ఉపాధ్యాయులు అనురాధ తదితరులు పాల్గొన్నారు.

## పలు శుభకార్యాల్లో పాల్గొనన డీసీఎంఎస్ వైస్‌చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు

పాల్వంచ ఆగస్టు 24 ప్రభాతవార్త



డీసీఎంఎస్ వైస్ ఛైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు బుధవారం పలు శుభకార్యాల్లో పాల్గొన్నారు. పాతపాల్వంచ గడియకట్ట మైసమ్మ తల్లి దేవాలయం వద్ద అగ్నిమండల భాస్కరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నెల్లూరుజిల్లా గులగమూడి వెంకయ్యస్వామి ఆరాధనా కార్యక్రమంతో పాటు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. పాతపాల్వంచ గడియాకట్ట వాసి లారీ అసోసియేషన్ సభ్యులు నడుకుదిటి సుబ్రహ్మణ్యం కుమార్తె వివాహ రిసెప్షన్‌లో పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించారు.

## తపాలా శాఖ ఇంటింటి ప్రచారం

పాల్వంచ ఆగస్టు 24 ప్రభాతవార్త

ఆజాద్‌కా అమృత మహోత్సవాల్లో భాగంగా తపాలా శాఖ ఆధ్వర్యంలో పొదుపు ఖాతాలపై బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తపాలాశాఖ సూపరింటెండెంట్ బానోత్ రవికుమార్ ఆధ్వర్యంలో పాల్వంచ పట్టణ పోస్టల్ శాఖ తపాలా కార్యాలయంలో గల పథకాల గురించి ఇంటింటి ప్రచారం నిర్వహించి అవగాహన కల్పించారు. నెట్‌బ్యాంకింగ్, ఏటీఎం సౌకర్యాలు తమశాఖలో ఉన్నట్లు తెలియజేశారు. సుకన్య పాలసీ, ఆర్డీ ఇన్సూరెన్స్ మొదలగు పథకాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలోని కొన్ని పథకాల గురించి వివరిస్తూ 39 రూపాయలు చెల్లింపుతో పదిలక్షల రూపాయల యాక్సిడెంటల్ పాలసీ, పదిసంవత్సరాల లోపు పిల్లలకు సుకన్య పాలసీ వంటి అనేక పథకాల గురించి వివరించాల్సిందిగా అధికారులకు, సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాల్వంచ ఎస్.డి. పోస్టల్ ఇన్స్‌పెక్టర్ సురేందర్, ఐసిసిబి అసిస్టెంట్ మేనేజర్ జగదీష్, ఎస్.పి.ఎం. ఉపేందర్, బ్రాంచ్ పిఎం ఎల్లారావు పాల్గొన్నారు.






# సీతమ్మ సాగర్ ప్రాజెక్ట్ పనులపై సమీక్ష నిర్వహించిన శాసనసభ్యులు పొదెం

భద్రాచలం ప్రభాతవార్త :

భద్రాచలం శాసనసభ్యులు పొదెం వీరయ్య ఆదేశాల మేరకు భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయమునకు వచ్చి సీతమ్మసాగర్ ఇరిగేషన్ ప్రాజెక్టు యొక్క పని వివరములను మరియు పూర్తి చిత్ర పట్టికతో ప్రపోజ్డ్ ప్రాజెక్టు వివరములను బుధవారం భద్రాచలం శాసనసభ్యులుకి వివరించిన సీతమ్మసాగర్ ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్ రెడ్డి మరియు శాఖ డీఈలు, ఏఈలు. ఈ సందర్భంగా శాసనసభ్యులు భద్రాచలం నియోజకవర్గంలో నిర్మించబడుతన్న సీతమ్మసాగర్ ప్రాజెక్టు వలన భద్రాచల నియోజకవర్గ రైతాంగానికి ఉపయోగం లేకుండా పోయిందని, దుమ్ముగూడెం మండలంలోని ఉప్పరిగూడెం, వద్దిపేట, ఉంజుపల్లి,



సింగసముద్రం, కొయ్యూరు, సుబ్బంపేట ప్రాంతాలు కవర్ అయ్యే విధంగా అక్కడ కూడా ఒక లిఫ్ట్ స్కీం ప్రతిపాదించి ప్రతిపాదిత ఎస్టిమేషన్ కాపీలు తనకు అందించాలని ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి ఈ స్కీములు శాంక్షన్ అయ్యే విధంగా చూసి భద్రాచలం నియోజకవర్గ ప్రజలకు ఉపయోగపడే విధంగా చర్యలు చేపడుతానని తెలియచేయడం జరిగింది.

## ఎమ్మెల్యే రాజాసింగ్‌పై ఫిర్యాదు

బూర్గంపహాడ్ ప్రభాతవార్త :



మహ్మద్ ప్రవక్తపై భాజపా ఎమ్మెల్యే రాజాసింగ్ అనుచిత వీడియో విడుదల చేయడం శోచనీయమని పేర్కొంటూ ఆయనపై పీడీ యాక్టు కింద కేసు నమోదు చేయాలని ముస్లిం మైనార్టీల సంక్షేమ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ అధ్యక్షులు మహిముద్ ఖాన్ బుధవారం మండల పరిధిలోని పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజాసింగ్ చర్య ముస్లిం మనోభావాలను తీవ్రంగా దెబ్బతీసిందన్నారు. రాజాసింగ్ మీరు మత విద్వేషాలను రెచ్చగొడుతున్నారని, మీరు రెచ్చగొట్టినంత మాత్రాన ప్రజలు అజ్ఞానులు కారు జ్ఞానులని, నీ గురించి తెలియనంత అమాయకులు కారు ప్రజలు. ముఖ్యంగా మీ పార్టీ వాళ్లే మీ గురించి తెలిసే నిన్ను పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. ఇకనైనా బుద్ధి తెచ్చుకోకపోతే తెలంగాణ రాష్ట్ర ప్రజలు తగిన బుద్ధి చెబుతారని ఆయన అన్నారు. కార్యక్రమంలో నాయకులు ఖదీర్, పాష, ముంతాజ్, యాకుబ్ పాషా, మున్నా, షాబజ్, రహమాన్ తదితరులు పాల్గొన్నారు.

## ముంపు బాధితులకు తనవంతు సాయం

### ఎన్ఆర్ఐ ఉద్యోగి స్వప్నకుమారి

బూర్గంపహాడ్ ప్రభాతవార్త :



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండల సారపాక గ్రామంలో సారపాకలో పుట్టి పెరిగి ఉద్యోగరీత్యా సింగపూర్‌లో నివాసం ఉంటున్న సుంకరి స్వప్న కుమారి గత నెలలో వచ్చిన వరదల వల్ల సర్వం కోల్పోయిన తన గ్రామస్తుల పరిస్థితిని వీడియో రూపంలో చూసి చలించిపోయి, తాను పుట్టి పెరిగిన ఊరివారి కోసం తన వంతుగా సాయం చేయాలనే తపనతో సింగపూర్ నుండి బుధవారం వరద బాధితుల సహాయార్థం సుమారు 150 కుటుంబాలకు రూ.2000 విలువైన నిత్యావసర సరుకులను, తమ కుటుంబ సభ్యుల ద్వారా వరద బాధితులకు పంచడం జరిగినది. కార్యక్రమంలో స్వప్న కుమారి తల్లిదండ్రులు వెంకటేశ్వరరావు, సర్వసతి, అన్నయ్య సతీష్, వారాల కనకారావు పాల్గొన్నారు.

## ప్రజాదరణను ఎవరూ అడ్డుకోలేరు

భద్రాచలం ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్రంలో అక్రమ అరెస్టులు, అరాచక దాడులు, నిరంకుశ నిర్బంధాలపై నిరసనగా బుధవారం బీజెపి భద్రాచలం మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ సెంటర్ నందు నల్ల రిబ్బెన్ బ్యాడ్జిలను ధరించి నిరసన వ్యక్తం చేసారు. అనంతరం పార్టీ మండల అధ్యక్షుడు మూలిశెట్టి రాంమోహన్‌రావు మాట్లాడుతూ ఢీల్లీ లిక్కర్ స్కామ్‌లో తన కుటుంబ సభ్యుల ప్రమేయం ఉన్నట్లు చర్చ జరుగున్న సమయంలో ఆ చర్చను పక్కదారి పట్టిచేందుకే కేసీఆర్ ప్రజాసంగ్రామ యాత్రను అడ్డుకునే కుట్ర చేసారని అన్నారు. బీజెపికి వస్తున్న ప్రజాధరణను ప్రజాసంగ్రామ యాత్రకు దారి పొడవునా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని దీనిని జీర్ణించుకోలేని కేసీఆర్ శాంతిభద్రతల పేరుతో బండి సంజయ్ యాత్రను అడ్డుకోవడం సరికాదని అన్నారు. 1400 మంది యువకుల బలిదానాలు లక్షలాదిమంది త్యాగాలతో తెచ్చుకున్న తెలంగాణలో కొందరు మాత్రమే భోగభాగ్యాలు అనుభవిస్తున్నారని విమర్శించారు. కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ కుంజా ధర్మ, మండల ప్రధాన కార్యదర్శులు అల్లాడి వెంకటేశ్వరరావు, చెల్లుబోయిన వెంకన్న, నాయకులు సూరత్ సుదర్శన్, దేవరపల్లి వెంకటేశ్వర్లు, పిసి.కేశవ్, రూపాదేవి, శ్రీనివాస్, కాక వెంకమ్మ, తదితరులు పాల్గొన్నారు.



## మానవత్వం చాటుకున్న నిత్య సేవకుడు

### కడాలి నాగరాజు

భద్రాచలం క్రైమ్ ప్రభాతవార్త :



భద్రాచలం పట్టణానికి చెందిన నిత్యసేవకుడు కడాలి నాగరాజు మరోసారి తన మానవత్వం చాటుకున్నారు. ఐదు రోజుల క్రితం సారపాక సుందరయ్య నగర్‌కు చెందిన రామ్‌బాయి అనే మహిళ 55సంవత్సరాలు, కూలీ చేసుకొని జీవితాన్ని కొనసాగిస్తుంది. సారపాక సెంటర్లో గుర్తు తెలియని వాహనం ఢీకొని ఎడమ కాలు ఫ్రాక్చర్ అయినది, మీడియా మిత్రుడు ద్వారా భద్రాచలంకు చెందిన కడాలి నాగరాజుకి ఫోన్ చేయగా వెంటనే స్పందించి గవర్నమెంట్ హాస్పిటల్లో జాయిన్ చేసినారు, చికిత్స అనంతరం 41 రోజుల పాటు బెడ్‌పైనే ఉండాలని తగు జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్‌లు చెప్పడంతో తనకు ఇంటి వద్ద ఎవరూ లేరని ఆసుపత్రిలోనే ఉంటానని తన దీన పరిస్థితిని రామ్‌బాయి డాక్టర్‌లకు చెప్పుకుంది. దాంతో హస్పటల్ లోనేఉండేందుకు అనుమతిని ఇచ్చారు.

## మండల కేంద్రంలో 6వ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్ష

### -మండలాన్ని పోలవరం ముంపు మండలంగా ప్రకటించాలి

### -29 ఆగస్టున చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలి

బూర్గంపహాడ్ ప్రభాతవార్త :



బూర్గంపహాడ్ మండల కేంద్రంలో 6వ రోజుకి చేరిన రిలే నిరాహార దీక్షలు బూర్గంపహడ్ మండలాన్ని పోలవరం ముంపు మండలంగా ప్రకటించి మెరుగైన ప్యాకేజ్, 2013 భూ సేకరణ చట్ట ప్రకారం సమగ్ర పరిహారం ఇవ్వాలని కోరుతూ దీక్షలు కొనసాగుతున్నాయి. 6వ రోజు దీక్షలో యాదవ్ బస్తి నుండి పెద్ద సంఖ్యలో మహిళలు ముస్లిం మహిళలు మొత్తం 53 మంది దీక్షలో పాల్గొన్నారు. వీరికి మాజీ ఎంఎల్ఏ కుంజా బిక్షం సతీమణి కుంజా కనసాని విందమ్మ చేతుల , మీదుగా పూల మాలలు వేసి దీక్షను ప్రారంభించారు. బుధవారం దీక్ష శిబిరాన్ని కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు చందా సంతోష్ సందర్శించి సంఘీభావం తెలియజేసారు. అనంతరం వారు మాట్లాడుతూ ముంపు ప్రాంత ప్రజలకు న్యాయబద్ధమైన గోదావరి ముంపు సమస్యను పరిష్కరించాలని, బూర్గంపహాడ్ గోదావరి ముంపు ప్రాంతాలకు శాశ్వత పరిష్కారం చూపించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. అనంతరం దీక్షలో వారు కూడా పాల్గొనడం జరిగింది. అదేవిధంగా కన్వీనర్ కె.వి.రమణ మాట్లాడుతూ 29 ఆగస్టున చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని, మండలంలోని ముంపు ప్రాంత ప్రజలను కోరడం జరిగింది. కార్యక్రమంతో ఈ సమస్య ప్రభుత్వాల దృష్టికి వెళుతుందని ఆశాభావం వ్యక్తం చేసారు. దీక్షా శిబిరంలో మహిళలందరూ ముంపు బాధిత గ్రామాలను గుర్తించి పోలవరం ప్యాకేజి ప్రకటించాలని పెద్ద ఎత్తున నినదించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుల దుర్గంపూడి కృష్ణారెడ్డి, జిల్లా మైనారిటీ అధ్యక్షులు మహమ్మాద్ ఖాన్, మందా నాగరాజు, ఎల్లంకి రామకృష్ణ, బర్ల నాగమణి, కొమ్ము నాగేంద్రబాబు, ప్రధాన కార్యదర్శి దామర శ్రీను, మున్న మొహమ్మాద్, డేగల ధర్మయ్య, చీర్ల భద్రమచ కణసాని గోవిందమ్మ, పోలుకొండ ప్రభాకర్, భూపల్లి నరసింహారావు, దాసరి సాంబ, రాయల వెంకటేశ్వర్లు, చిన్న యాకుబ్, ఎస్‌కె.బాబా, ఆటో యూనియన్ సభ్యులు, పాసికంటి మురళి, ముదిగొండ బాలకృష్ణ, తదితరులు పెద్ద సంఖ్యలో ముస్లీం, హిందూ, క్రిష్టియన్, అన్ని వర్గాల మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## 31 వ రోజుకు చేరిన విఆర్ఏ ల సమ్మె

దుమ్ముగూడెం ప్రభాతవార్త :

విఆర్ఏ ల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నిర్వహిస్తున్న సమ్మె బుదవారం 31 రోజుకు చేరింది దుమ్ముగూడెం మండల రెవెన్యూ కార్యాలయ ఆవరణలో సమ్మె శిభిరం వద్ద వీఆర్ఏలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వీఆర్ఏలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని న్యాయమైన మా సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు రాష్ట్ర ప్రభుత్వం వీఆర్ఏలను చిన్నచూపు చూస్తుందని వీఆర్ఏ వ్యవస్థను దెబ్బతీసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు వీఆర్ఏల సమస్యలు పరిష్కారం అయ్యేదాకా సమ్మెను కొనసాగిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ సమ్మె శిభిరంలో వీఆర్ఏలు కె గణేష్, జి రాజేష్, పి నవీన్, నాగేష్, మహేష్, సీతరాములు, చిరంజీవి, ఈశ్వర్, శాలిని, వెంకటలక్ష్మి, ముత్యం, వీరాజు తదితరులు పాల్గొన్నారు.




## పోలోజు లక్ష్మీనారాయణకు నివాళులర్పించిన మేయర్

*కార్పొరేషన్ ఆగస్టు 24 ప్రభాతవార్త*



ఖమ్మం నగర పాలక సంస్థ పారిశుద్ధ్య విభాగం సీనియర్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ పోలోజు లక్ష్మీనారాయణ ప్రసాద్ (ఎల్.ఎన్.ప్రసాద్) గత పది రోజుల క్రితం జరిగిన యాక్సిడెంట్‌లో తలకు బలమైన గాయమై హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ మృతి చెందారు. బుధవారం వారి నివాసంలో ఆయన పార్థివ దేహాన్ని ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రభుత్వం నుండి సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని తెలిపారు. వారితో స్థానిక కార్పొరేటర్ బి.జి.క్లమెట్, సహాయ కమిషనర్ మల్లీశ్వరి, 40వ డివిజన్ కార్పొరేటర్ దాదే అమృతమ్మ, సతీష్, ఫణి, సిబ్బంది, యూనియన్ నాయకులు తదితరులు ఉన్నారు.

## మొదటి కౌన్సిల్ సమావేశంలో ఆమోదం పొందిన 16 అంశాల ఎజెండా

*కార్పొరేషన్ ఆగస్టు 24 ప్రభాతవార్త*



ఖమ్మం కార్పొరేషన్ కార్యాలయం కౌన్సిల్ హాల్ నందు కౌన్సిల్ సమావేశం బుధవారం నగర మేయర్ పునుకొల్లు నీరజ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో 16 అంశాలతో కూడిన ఎజెండాను సభ్యులందరూ ఆమోదించారు. మొదటి సమావేశం నందు ఎమ్మెల్సీ తాత మధుసూదన్ రావు ప్రమాణస్వీకారం చేసి సభ్యులకు పరిచయమయ్యారు. ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో గల 60 డివిజన్ల అభివృద్ధి కొరకు నిధులను కేటాయిస్తామని మేయర్ తెలిపారు. ఖమ్మం నగర అభివృద్ధిలో భాగంగా ఎమ్మెల్సీ నిధులను కేటాయించాలని మేయర్ కోరగా ఎమ్మెల్సీ తాత మధుసూదన్‌రావు తన వంతు నిధులను నగర అభివృద్ధికి కేటాయిస్తానని అన్నారు. అనంతరం ఎమ్మెల్సీ తాతా మధుసూదన్‌ను మేయర్, కమిషనర్‌లు శాలువాతో సత్కరించి సన్మానించారు.




# ఈబర్త్ పోర్టల్‌లో ప్రసవాల నమోదు తప్పనిసరి

**జిల్లాలో గల అన్ని ప్రైవేటు ఆసుపత్రులు, ల్యాబ్‌లు విధిగా నమోదు చేయాలి**

**జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి బి.మాలతి**

*ఖమ్మంవైద్యవిభాగం ఆగస్టు 24 ప్రభాతవార్త*



జిల్లాలో గల అన్ని ప్రైవేటు ఆసుపత్రులు, ల్యాబ్‌లు తప్పనిసరిగా ఈబర్త్ పోర్టల్‌లో ప్రసవాలు నమోదు చేయాలని, అలాగే ఐహెచ్‌ఐపి, ఆయుష్మాన్‌భారత్ డిజిటల్ మిషన్ కార్యక్రమంలో ఆసుపత్రుల వివరాలను నమోదు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా.బి.మాలతి చెప్పారు. బుధవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో ప్రైవేటు ఆసుపత్రుల యజమానులు, డాక్టర్లకు ఈబర్త్ ఐహెచ్‌ఐపి, ఆయుష్మాన్‌భారత్ డిజిటల్ మిషన్ అనే అంశాలపై శిక్షణా కార్యక్రమంపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో ప్రసవాలు జరిపే ప్రైవేటు ఆసుపత్రులు తమ సెంటర్లలో జరిగే ప్రతి ప్రసవం వివరాలను ఈబర్త్ పోర్టల్‌లో అప్‌డేట్ చేయాలని, తద్వారా సాధారణ ప్రసవాలు, సి సెక్షన్ ప్రసవాలు, వాటి స్థితిగతులు కారణాలు తెలుస్తాయని, అలాగే ప్రభుత్వ ఆదేశాల ప్రకారం సాధారణ ప్రసవాల సంఖ్యను పెంచాలని సూచించారు. ప్రతి డయాగ్నస్టిక్ ల్యాబ్‌లు వారు చేస్తున్న పరీక్షల వివరాలు ఐహెచ్‌ఐపి (ఇండిగ్రేటెడ్ హెల్త్ ఇన్ఫర్మేషన్ ప్లాట్‌ఫామ్)లో ఫామ్-పి, ఫామ్-ఎల్‌లను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని తద్వారా వ్యాధి నిర్ధారణ పరీక్షలు, వ్యాధి తీవ్రతలను గుర్తించి వాటిని నివారింప గలుగుతామని అన్నారు. అలాగే ఆయుష్మాన్‌భారత్ డిజిటల్ మిషన్ నందు ప్రతి ఆసుపత్రి తప్పనిసరిగా నమోదు కావాలని అప్పుడే ఆసుపత్రుల వివరాలు, సేవలు, చికిత్సలు తెలుస్తాయని ప్రభుత్వ ఆసుపత్రుల అన్నింటిని నమోదు చేశామని, ప్రైవేటు ఆసుపత్రులు కూడా నమోదు చేసుకోవాలని సూచించారు. తదనంతర పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఈబర్త్ ఐహెచ్‌ఐపి, ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్‌లో ఎలా అప్‌డేట్ చేయాలో సవివరంగా వివరించారు. డిప్యూటీ డిఎంహెచ్.ఒ డాక్టర్ రాంబాబు, పి.ఒ.(ఎంసిహెచ్) డా.సైదులు, పిఒ. డిటిటి డా.మోత్యా, సిడిపిఒ నీలోహన, డిప్యూటీ డీఈఎంమో జి.సాంబశివారెడ్డి పాల్గొన్నారు.

# టిఆర్ఎస్ పార్టీ ఏజెంట్‌గా వ్యవహరిస్తున్న ఎంపిడివోను సస్పెండ్ చేయాలి

*నేలకొండపల్లి, ఆగస్టు 24 ప్రభాతవార్త:*



అధికార టిఆర్ఎస్ పార్టీ ఏజెంట్‌గా వ్యవహరిస్తున్న నేలకొండపల్లి ఎంపిడివోను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యం లో వివిద గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసి మెంబర్‌లు, కాంగ్రెస్ నాయకులు బుధవారం నేలకొండపల్లి మండల పరిషత్ కార్యాలయం ముందు ధర్నా ఆంధోళన నిర్వహించారు. ఎంపిడివో ఏకపక్షంగా వ్యవహరిస్తోన్నాడని, కొత్త ఫెన్షన్‌ల జాబితాను గ్రామ సర్పంచ్‌లకు పంపించకుండా ఎంపిడివో నేరుగా టిఆర్ఎస్ నాయకులకు పంపడాన్ని నిరసిస్తూ వారు నినాధాలు చేస్తూ ఆంధోళన చేసారు. గ్రామ పంచాయతీలకు చేరాల్సిన ఆసరా కొత్త పెన్షన్‌ల జాబితా అధికార టిఆర్ఎస్ పార్టీ నాయకులకు చేరవేయడం ఏమిటని వారు ప్రశ్నించారు. ఆసరా పెన్షన్‌లలో అవకతవకలు జరిగాయని అందుకు ఎంపిడివోనే భాధ్యత వహించాలని వారు డిమాండ్ చేసారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు, నేలకొండపల్లి ఎంపిటిసి మెంబర్ బొడ్డు బొందయ్య మాట్లాడుతూ ఆసరా కొత్త పెన్షన్‌ల జాబితాను కాంగ్రెస్ పార్టీకి చెందిన సర్పంచ్‌లు, ఎంపిటిసి మెంబర్‌లు ఎంపిడివోను ఎన్ని పర్యాయాలు అడిగినా ఇంకా జాబితా ఫైనల్ కాలేదని చెప్పారన్నారు. కాగా, గత మంగళవారం మండల పరిషత్ కార్యాలయం నుంచి నేరుగా టిఆర్ఎస్ పార్టీ నాయకులకు ఆసరా పెన్షన్‌ల కొత్త జాబితాను పంపారని ఆయన ఆరోపించారు. గ్రామాలలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు పెన్షన్ లబ్ధిదారులకు ఫోన్ చేసి మేమే మీకు పెన్షన్ ఇచ్చేది, మీ పేరు లిస్ట్‌లో ఉంచాల వద్దా, మాకు అనుకూలంగా ఉంటే మీపేరుకు టిక్ కొడతాం, లబ్ధిదారుల ఎంపిక చేసే పని మాకు అప్పగించారని చెప్పి బెదిరిస్తున్నారని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులను అవమానపర్చే విధంగా మండల పరిషత్ అధికారులు వ్యవహరిస్తోన్నారని ఆయన ఆంధోళన వ్యక్తం చేసారు. నేలకొండపల్లి గ్రామ సర్పంచ్ రాయపూడి నవీన్, ఉపసర్పంచ్ లక్కం కొండలు, స్ధానిక ఎంపిటిసి మెంబర్ దోసపాటి కల్పన, మాజీ సర్పంచ్ మామిడి వెంకన్న, బోదులబండ ఎంపిటిసి మెంబర్ కట్టెకోల సుధాకర్, కాంగ్రెస్ మైనార్టీ సెల్ జిల్లా నాయకుడు ఎస్‌కే.హుస్సేన్, మండల కాంగ్రెస్ నాయకులు గుడిబోయిన వెంకటేశ్వర్లు, జంగం లక్ష్మీనారాయణ, కుక్కల నరేష్, పాల్గొన్నారు.

# మట్టి మాఫియా పై చర్యలు తీసుకోవాలి

**- అర్ధరాత్రి ట్రాక్టర్లు, లారీలతో మట్టి రవాణా**

**- ప్రశ్నించే వారిపై దాడులు, బెదిరింపులు**

**- ఫిర్యాదు చేసిన పట్టించుకోని పోలీస్ అధికారులు**

**- విలేకరుల సమావేశంలో బాధితుల ఆవేదన**

*ఖమ్మం ప్రభాతవార్త ఆగస్టు 24*



ఖమ్మం నగరంలోని 8వ డివిజన్లో సంవత్సరంన్నర కాలంగా ప్రభుత్వ భూముల్లోని మట్టిని అక్రమంగా రవాణా చేస్తూ ప్రశ్నించిన వారిపై మట్టి మాఫియా దాడులు చేస్తూ, చంపుతామంటూ బెదిరిస్తున్న వారిపై అనేకమార్లు అర్బన్ పోలీసులకు ఫిర్యాదు చేస్తే పట్టించుకోవడం లేదని బాణోత్ గోపి ఆరోపించారు. బుధవారం ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాణోతు గోపి మాట్లాడుతూ 8వ డివిజన్లోని ఎల్.బి.నగర్‌కు చెందిన వాంకుడోత్ సురేష్ అర్ధరాత్రి వేళ ట్రాక్టర్లు, టిప్పర్లతో ప్రభుత్వ భూముల్లోని మట్టిని అక్రమంగా రవాణా చేస్తూ కాలనీలో సైడ్ కాలువ పేరుతో తీసిన మట్టిని కూడా అమ్ముకొని అలానే వదిలేస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. రాత్రి వేళ భారీ శబ్దాలతో వాహనాలు తిరుగుతూ ఉంటే ప్రశ్నించిన తనపై ట్రాక్టర్, లారీ డ్రైవర్లు సురేష్ వద్ద పనిచేసే రమేష్, యాకయ్య, మోహన్‌తో పాటు మరికొంతమంది దాడిచేసి కొడితే తలకు గాయాలు, వెన్నుపూసకు దెబ్బతగిలి పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మైనింగ్, రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినా స్పందించటం లేదన్నారు. డ్రైవర్లు, అక్కడ పనిచేసే సుమారు 20 మంది సభ్యులు మద్యం మత్తులో ఎవరు ప్రశ్నించిన వారిపై బెదిరింపులు, దాడులకు పాల్పడుతు న్నారని, భయభ్రాంతులకు గురిచేస్తున్నారని, ఆడవారని కూడా చూడకుండా మీదిమీదికి వచ్చి బెదిరిస్తున్నారని ఎల్.బి.నగర్‌కు చెందిన అరుణ, కమాలి ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా అధికారులు స్పందించి దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, అక్రమ రవాణా చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

# పేదరికం..ప్రాణసంకటం...

**ఆర్థిక లేమితో పెరుగుతున్న మరణాలు... పెరిగిన ఆర్థిక వేధింపులు..ఆపై ఆత్మహత్యలు... బలవన్మరణాలు అత్యధికంగా చోటు చేసుకుంటున్న వైనం**




ప్రభాతవార్త ప్రతినిధి – జయశంకర్ భూపాలపల్లి

సాధారణ, మధ్యతరగతి కుటుంబాల్లో ఇటీవల బలవన్మరణాల సంఖ్య గణనీయంగా పెరిగాయనే చెప్పుకోవచ్చు. ఒకప్పుడు కుటుంబ కలహాలు, ఇతరత్ర కారణాలతో ఆత్మహత్యలకు పాల్పడే వారు. ప్రస్తుతం ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఇటువైపుగా పురిగొల్పుతుందని చెప్పక తప్పదు. దీనికి తోడు కరోనా కష్టకాలం నుంచి ఆయా వర్గాల కుటుంబాల్లో ఉపాధి లేకపోవడం, ఆర్థిక లేమి వంటివి ఆత్మహత్యలకు పాల్పడేలా చేస్తున్నాయని పలువురు విశ్లేషకులు చెబుతున్నారు. ఇలా బలవన్మరణాలు అత్యధికంగా ఇలాంటి సంఘటనలతోనే చోటు చేసుకోవడం గమనార్హం.

పేద, సామాన్య, మధ్యతరగతి కుటుంబాల వారికి రోజు గడవటమే నేడు కష్టంగా మారుతుంది. దీంతో కొందరు అప్పులు చేసి జీవనం సాగిస్తుంటే, మరికొందరు అప్పులు పుట్టక, చేయడానికి పని లేక, తినడానికి తిండి లేక, పేదరికంతో సమాజంలో బతకలేక బలవన్మరణానికి పాల్పడుతున్నారు. గత పదేండ్ల కాలంలో ఎన్నడూ లేని విధంగా ఉపాధి సైతం కష్టతరంగా మారింది. ఒకప్పుడు కుటుంబ కలహాలు, ఇతరత్రా సమస్యలతో బలవన్మరణాలకు పాల్పడిన వారు నేడు ఆర్థిక సమస్యలతో బలవన్మరణాలకు పాల్పడిన వారు ఆర్థిక సమస్యలతో సతమతమై ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. జిల్లాలో కొంతకాలంగా ఎక్కువగా మరణాలు సంభవించాయంటే అతిశయోక్తి కాదు. ఇలా మృతి చెందిన వారిలో అత్యధికులు పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన వారే కావడం దురదృష్టకరం.

**–ప్రాణాల పైకి తెస్తున్న ఆర్థిక లావాదేవీలు..**

కరోనా విపత్కర పరిస్థితుల నుంచి నేటికీ పేద, మధ్యతరగతి కుటుంబాలు ఆర్థిక ఇబ్బందుల నుంచి కోలుకోలేని పరిస్థితి నెలకొంది. గతంలో చేసిన అప్పులను, ఇతరత్రా ఆర్థిక కార్యకలాపాలను తీర్చాలంటూ కొందరూ పేద, మధ్యతరగతి వర్గాలపై ఒత్తిడి తెస్తున్నారు. ఒక పక్క కుటుంబానికి నెట్టుకురావడమే గగనంగా మారుతున్న నేటి తరుణంలో ఆర్థిక ఒత్తిళ్లు ప్రాణాల పైకి తెస్తున్నాయి. అప్పుల వారి ఒతిత్తళ్ల తాళలేక కొందరూ ఆత్మహత్యలకు పాల్పడుతున్న సంఘటనలు జిల్లాలో ఎక్కడో చోటా వెలుగు చూస్తునే ఉన్నాయి. అప్పులు తీర్చని పక్షంలో నోటీసులు ఇస్తామని బెదిరింపులకు సైతం పాల్పడుతున్న వారు లేకపోలేదు. అనుకోని విపత్తు ప్రజల్ని పీడించుకుని తినడంతో గత్యంతరం లేని పరిస్థితుల్లో బలవన్మరణాలకు పాల్పడడం ఆలోచించదగ్గ విషయం. బకాయిదారులపై ఒత్తిళ్లు తేవొద్దంటూ ప్రభుత్వం చెబుతున్నప్పటికీ కొంతమంది మాత్రం జలగలాల్ల పీడిస్తున్నారంటూ పలువురు వాపోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఆర్థిక వేధింపులకు పాల్పడుతున్న వారిని కట్టడి చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది.


# ఈరోడ్డు మీదుగా వెళ్ళేదెలా?

**ఉన్నది 200మీటర్లు, ప్రయాణం 5నిమిషాలు**
**వాహన దారులకు పట్టపగలే చుక్కలు**
**ఏవిధంగా వెళ్ళాలో తెలియని పరిస్థితి**
**అధికారులంతా ఈరోడ్డు మీదుగానే తిరుగుతారు**
**ప్రమాధాలు జరుగుతున్నా అధికారులకు పట్టింపేది?**

మంగపేట ఆగస్టు24, ప్రభాతవార్త

ఇది ప్రధాన రహదారి నిత్యం వందలాది వాహనాలతో రద్దీగా ఉంటుంది, ఉన్నది 2వందల మీటర్లే దాని మీదుగా వెళ్ళాలంటే సుమారు 5నిషాలకు పైగా సమయం పడుతుంది వాహనదారులకు అంటే ఆరోడ్డు ఏవిధంగా ధ్వంసం అయ్యిందో అర్థమవుతుంది. గత నెలలో ఇదే రోడ్డు మీదుగా సీఎం కేసీఆర్ భద్రాచలం వెళ్ళారు. నిత్యం అధికారులు, ప్రజా ప్రతినిధులు ఇదే రోడ్డు మీదుగా వాహనాల మీద వెళ్ళుతుంటారు అయినా వారికి ఈరోడ్డుపై గుంతలు, పైకి తేలిన ఇనుప సువ్వలు, సిమెంటు రాళ్ళు ఇవి వారికి కన్పించక పోవడం శోచనీయం, గుంతల్లో పడి అనేక మంది వాహన దారులు గాయాలపాలైన, వాహనాలు డ్యామెజి అయిన సందర్భాలు ఉన్నాయి. గత 2నెలలుగా ఈరోడ్డు ఈవిధంగానే ఉంది ఇప్పటికి ఈరోడ్డు మీదుగా మంత్రులు, జిల్లా కలెక్టర్, ఆర్డీఓ, ఐటిడిఏ పీఓ, ఎస్పీ, సబ్ కలెక్టర్, ఎంపీలు, ఎమ్మెల్యేలు, జెడ్పీ చైర్మెన్‌లు అనేక మంది అధికారులు ఈరోడ్డు మీద నుండి వెళ్ళిన వారిలో ఉన్నారు. ఒక్కరు కూడా వెంటనే ఈరోడ్డుకు మరమ్మత్తులు చేయండని చెప్పక పోవడం ప్రధాన రహదారులపై అధికారులల్లో, నాయకుల్లో ఎంత శ్రద్ధ ఉందో కన్పిస్తుంది.

మంగపేట మండలం నుండి ఏటూర్‌నాగారం వైపు వెళ్ళాలంటే మార్గం మధ్యలో జీడివాగు ఉంది, దీనికి కూతవేటు దూరంలో ఐటిడిఏ కార్యాలయం ఉంది. ప్రధాన రహదారిపైన ఉన్న జీడివాగు ఇది లోలెవల్ బ్రిడ్జి ప్రతీ వర్షాకాలం ఈవాగు పైన ఉన్న రోడ్డు ధ్వసమవుతూనే ఉంది అయినా అధికారులు, ప్రజా ప్రతినిధులు దృష్టి సారించడం లేదు ప్రతీ సంవత్సరం వర్షాకాలంలో ఒకటి రెండు సార్లు బారీ వర్షాలకు వాగు పొంగి బ్రిడ్జి మీదుగా నీళ్ళు వెళ్ళుతాయి ఆసమయంలో ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచి పోతాయి. ఈసారి కురిన బారీ వర్షాలకు వరదలు ఎక్కువగా రావడం, ఆబ్రిడ్జి మీద నుండి నీళ్ళు వెళ్ళడంతో బ్రిడ్జిపైన ఉన్న సిమెంట్ బిల్లలు ఎక్కడి కక్కడ పగిలి పోవడంతో రోడ్డు ధ్వంసమైంది, కొట్టుకు పోవడంతో కొట్టుకు పోయిన దగ్గర ఇసుప సువ్వలు పైకి లేచాయి రోడ్డుకు రెండు ప్రక్కల, మధ్యలో గుంటలు పడటంతో వాహన దారులు ప్రమాదాలకు గురై గాయాల పాలవుతున్నారు. ఇంత దారునంగా ఉన్న రోడ్డుకు మరమ్మత్తులు చేయక పోవడం దారుణమంటున్నారు ప్రయాణికులు, గత నెలలో సీఎం కేసీఆర్ ఈజీడివాగు బ్రిడ్జి మీదుగానే భద్రాచలం బస్సులో వెళ్ళారు. అప్పుడు అధికారులు ఆగుంటల్లో మట్టి పోశారు తర్వాత వర్షాలకు మట్టి కొట్టుకు పోవడంతో మళ్ళీ అదే పరిస్థితి. ఇదే రోడ్డు మీదుగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, సత్యావతి రాథోడ్, ఎమ్మెల్యేలు సీతక్క, జెడ్పీ చైర్మెన్, జిల్లా కలెక్టర్, ఇతర జిల్లా స్థాయి అధికారులు, అనేక పార్టీలకు చెందిన రాష్ట్ర, జిల్లా నాయకులు ఈరోడ్డు మీదుగా వెళ్ళుతున్నారు. ఎవరికీ ఈరోడ్డు సమస్య పట్ట లేదంటే వారికి ప్రజా సమస్యలపై ఏవిధంగా శ్రద్ధ ఉందో అర్థమవుతుంది. ఇప్పటికైనా అధికారులు, రాజకీయ నాయకులు స్పందించి మంగపేట ఏటూర్‌నాగారం మార్గం మధ్యలో ఉన్న జీడివాగుపై ఉన్న గుంటలను వెంటనే మరమ్మత్తులు చేయాలని రెండు మండలాల ప్రజలు కోరుతున్నారు.



# 108 వాహనంలో ప్రసవం

చెన్నారావుపేట, ఆగస్టు 24, ప్రభాతవార్త

గర్భిణి 108 వాహనంలో ప్రసవమైనట్లు అంబులెన్స్ సిబ్బంది ఈ ఎన్‌టి అనిల్ కుమార్ పైలెట్ రాజారాం తెలిపారు. నెక్కొండ మండలం అప్పల్‌రావుపేటకు చెందిన చింతకింది రమ పురిటి నొప్పులు రావడంతో అంబులెన్స్‌లో నర్సంపేట ఏరియా ఆసుపత్రికి బుదవారం మధ్యాహ్నం తరళిస్తున్నామన్నారు. ఇదే క్రమంలో అమీనాబాద్ గ్రావ సమీపంలోకి రాగానే నొప్పులు అధికమై వాహనంలోనే మగ శిశువుక జన్మనిచ్చి ందన్నారు. ప్రసవం అనంతరం తల్లిబిడ్డ క్షేమంగా ఉన్నారని వారిని నర్సంపేట ఏరియా ఆసుపత్రికి తరళించడం జరిగిందన్నారు. కాగా అంబులెన్స్‌లో ప్రసవం కావడం పట్ల గర్భనీ బందువులు సంతోష వ్యక్తం చేసి సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.



## ఎట్టకేలకు కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసిన విద్యుత్ శాఖ

**వార్త కథనంతో కదిలిన విద్యుత్ సిబ్బంది**
**24 గంటల్లోపై రైతుల సమస్యకు పరిష్కారం**



నల్లబెల్లి, ఆగస్టు 24, ప్రభాతవార్త


అన్నదాతలకు విద్యుత్ కష్టాలు

అన్నదాతలకు విద్యుత్ కష్టాలు, 15 రోజులైన పట్టించుకోని విద్యుత్ అధికారులు అనే వార్త కథనం బుదవారం వార్త పత్రికలో ప్రచురితం కాగా దీనికి స్పందించిన విద్యుత్ శాఖ అధికారులు ఎట్టకేలకు సిబ్బందితో బుదవారం సాయంత్రం కొత్త విద్యుత్ ట్రాన్ స్ఫార్మర్‌ను భిగించి అన్నదాతల సమస్యను పరిష్కారం చేశారు. ఈ సమస్య పరిష్కారంతో ప్రభాతవార్తను నల్లబెల్లి స్థానిక రైతులు అభినందించారు. ఈ కథనంతో విద్యుత్‌శాఖ అధికారులు వెంటనే పాడైపోయిన ట్రాన్స్ ఫార్మర్‌ను తొలగించి ఆ స్థానంలో కొత్త ట్రాన్స్‌ఫార్మర్‌ను భిగించి విద్యుత్ సరఫరా చేశారు.దీంతో అన్నదాతలు, బిందులు బకిట్‌లతో తమ పంటలను కాపాడుకునేందుకు సుదూరం నుంచి తెచ్చే నీటికి స్వస్తి చెప్పి విద్యుత్ మోటర్ ద్వారా వారి పంట చేల్లకు నీరందించారు. మొత్తానికి 24 గంటల్లో సమస్య పరిష్కారం కావడంతో అన్నదాతలు ఊపిరి పీల్చుకున్నారు. ట్రాన్స్‌ఫార్మర్ భిగించిన సిబ్బందిలో హుస్సేన్,రంగయ్య తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ అవినీతిని ప్రజలకు వివరించేందుకే ప్రజాసంగ్రామయాత్ర

**బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు జి.వివేక్**

జనగామ, ఆగస్టు24, ప్రభాతవార్త:

బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండిసంజయ్‌కుమార్ అరెస్టుకు నిరసనగా జనగామ చౌరస్తాలో బుధవారం నిరసన దీక్ష ఏర్పాటు చేయడం జరిగింది. పట్టణ అధ్యక్షులు పవన్‌శర్మ అధ్యక్షత వహించగా, ముఖ్యఅతిథిగా మాజీ ఎంపీ, బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు జి.వివేక్ పాల్గొన్నారు. ఈసందర్భంగా వివేక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా అప్పుల ఊబిలో కూరుకపోయిందని, 5లక్షల కోట్ల రూపాయల అప్పుల్లో తెలంగాణ రాష్ట్రం ఉందని, మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ కాళేశ్వరం వంటి ప్రాజెక్టులు కమిషన్లకే పరిమితమయ్యాయని, బండిసంజయ్ కుమార్ నాయకత్వంలో ఈ రాష్ట్ర ప్రభుత్వ అవినీతిని బయటకు తీస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అవినీతిని ప్రజలకు వివరించడానికి ప్రజాసమస్య పోరాటం చేయాలనే ఉద్దేశంతో బండిసంజయ్ పాదయాత్ర ప్రారంభిస్తే దానిని ప్రజాస్వామికంగా నిలిపివేసి అరెస్టు చేయడం హేయమైన చరయ అన్నారు. దీనికి రాష్ట్ర ప్రభుత్వం తగిన మూల ్యం చెల్లించుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు దశమంత్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేవీఎల్ఎన్.రెడ్డి, ఉడుగుల రమేష్, రాష్ట్ర నాయకులు ముక్కెర తిరుపతిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి సౌడరమేష్, జిల్లా కార్యదర్శి మార్గ ఉపేందర్, గిరిజన మోర్చ రాష్ట్ర నాయకులు దేవరాయ ఎల్లయ్య, రూరల్ మండల అధ్యక్షులు బండారి తిరుపతి, ప్రధాన కార్యదర్శులు సంపత్, మధు, యువమోర్చ జిల్లా అధ్యక్షులు మహిపాల్, ఓబీసీ మోర్చ జిల్లా అధ్యక్షులు గుజ్జుల నారాయణ, జిల్లా ప్రచార కార్యదర్శి పెద్దోజు జగదీష్, కోట నవీన్, తోకల హరీష్, శివ, రవి పాల్గొన్నారు.



# రెవెన్యూ డివిజన్‌కు అఖిలపక్షం ఆధ్వర్యంలో ఆందోళనలు



**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:** ఇల్లెందు రెవెన్యూ డివిజన్‌తో పాటు కొత్తమండలాల ఏర్పాటుకై అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో ఉద్యమకార్యాచరణ రూపొందించ నున్నట్లు అఖిలపక్ష పార్టీ నాయకులు దొడ్డ డానియేల్, నభి, పరుచూరి వెంకటేశ్వర్లు, ఆర్ఎస్. బోసు, బందం నాగయ్య, తుపాకుల నాగేశ్వర్‌రావు అన్నారు. బుధవారం స్థానిక కాం గ్రెస్ పార్టీ కార్యాలయంలో అఖిలపక్ష సమా వేశాన్ని ఏర్పాటు చేశారు. కొత్త మండలాలు, ఇల్లెందు రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేస్తే ఈ ప్రాంత ప్రజలకు సౌలభ్యంగా ఉంటుందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి కొత్త మండలాల ఏర్పాటుతో పాటు రెవెన్యూడివిజన్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రజల ఆకాంక్షను తీర్చేందుకు ఈ ప్రాంత ప్రజాప్రతినిధులు సైతం ప్రభుత్వం పై ఒత్తిడి తేవాలన్నారు. లేని పక్షంలో అఖిలపక్షం ఆధ్వర్యంలో ఉద్యమించేందుకు ప్రణాళికలను రూపొందిస్తున్నామన్నారు. కొత్త మండలాల ఏర్పాటు, రెవన్యూ డివిజన్ ఏర్పాటుకై అఖిలపక్ష పార్టీలన్నీ ఏకమయ్యేందుకు సిద్దమయ్యాయని ప్రజలను భాగస్వామ్యులను చేస్తూ ఉద్యమిస్తామన్నారు. ఈ నెల 26న మరోసారి అఖిలపక్ష పార్టీలు సమావేశమవు తాయని అనంతరం ఉద్యమ కార్యచరణను ప్రకటిస్తామన్నారు. ఈ సమావేశంలో నాయకులు పులి సైదులు, సుదర్శన్‌కోరి, పరుచూరి వెంకటేశ్వర్లు, జాఫర్, యాకయ్య, కొక్కు సారంగపాణి, ఐజాక్, లింగంపల్లి శ్రీనివాస్, మసూద్, నాగరాజు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి



**ఇల్లెందు టౌన్, ప్రభావార్త:** భవన నిర్మాణరంగ కార్మికుల సమస్యలను పరిష్కరంచడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని వెంటనే పరిష్కరించాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో లేబర్ ఆఫీసర్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. బుధవారం అధికారికి వినతి పత్రం అందజేసిన అనంతరం బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు వి.మల్లికార్జున్ మాట్లాడారు. కార్మికులకు ఓస్‌హెచ్ కోడ్ 2020ని కలుపకుండా 1996 చట్టాన్ని కొనసాగించాలి, 1979 వలస కార్మికుల, 1996 భవన నిర్మాణ కేంద్ర కార్మికుల, 1998 సెస్ చట్టాలను రక్షించాలన్నారు. కొత్తగా ఏర్పడిన జిల్లాలో ఏసీఎల్, డీసీఎల్, ఏఎల్‌వోలను వెంటనే నియమించాలని, అసంఘటిత కార్మికులకు సామాజిక భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. కార్మికుల అడ్డావద్ద చట్టంలో రూపొందించిన విధంగా అన్ని మౌళిక వసతులను ఏర్పాటు చేయాలని, సెస్ వసూళ్లకు సిబ్బందిని నియమించాలని పేర్కొన్నారు. కార్మికులకు డబుల్ బెడ్‌రూం ఇళ్లను ఇవ్వాలని, 55 సంవత్సరాలు నిండిన ప్రతి కార్మికుడికి రూ.5వేల ఫించన్ ఇవ్వడంతో పాటు అన్ని సంక్షేమ పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దేవరకొండ శంకర్, నాయకులు ఊట్కూరి శ్రీనివాస్, తులసీరామ్, ఇసుబ్, వళి, కొమరయ్య తదితరులు పాల్గొన్నారు.

# బాసర టిప్రుల్‌ఐటిపై ప్రభుత్వ నిర్లక్ష్యం విడనాడాలి



**ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:** బాసర ట్రిపుల్ ఐటీలో గత ఆరు మాసాలుగా విద్యార్థులు తమ సమస్యలను పరిష్కరించాలంటూ ఆందోళనలు, దీక్షలు చేపడుతున్నా ప్రభుత్వం మాత్రం ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఫలితంగా విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడ్డాడని టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చాందావత్ రమేశ్‌బాబు, పట్టణ అధ్యక్షులు దాసరి గోపాలకృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. పూర్తి స్థాయి వైస్‌ఛాన్స్‌లర్‌ను నియమించాలంటూ ప్రభుత్వాన్ని కోరినప్పటికీ ఏమాత్రం పట్టించుకోలేదని వారి సమస్యలు ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాని పరిస్థితుల్లో ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. కనీస మౌళిక వసతులు, సరైన భోజనం, మూత్రశా లలు లేక విద్యార్థుల అనేక అవస్థలు పడుతు న్నారని అన్నారు. విద్యార్థులు సమస్యలపై ధర్నాలు చేస్తుంటే ప్రభుత్వం సెలవులు ప్రకటించి విద్యార్థులను ఇంటికి పంపించే ప్రక్రియలను చేపట్టడం ప్రభుత్వ అసమర్థతకు నిదర్శన మన్నారు. విద్యార్థి ఆత్మహత్యకు సంబందించి సమగ్ర విచారణ చేపట్టి కారకులకు తగిన శిక్ష విధించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి మౌనాన్ని విడనాడి ట్రిపుల్ఐటీ విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో స్వయంగా విద్యాశాఖ మంత్రి వెళ్లి హామీలు గుప్పించినా నేటికీ ఆ హామీలు నెరవేరక పోవడం బాధాకరమన్నారు. ఆత్మహత్య చేసుకున్న విద్యార్థి కుటుంబానికి న్యాయం చేయాలని ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా సంఘం ఆధ్వర్యంలో ఆందోళ నలు చేపడుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో రాజేశ్, నవీన్, వినీత్ పాల్గొన్నారు.

# శాంతియుతంగా ఆందోళన చేస్తే అరెస్టులా




**గుండాల, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాసేవిధంగా వ్యవహరి స్తుందని పీడీఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షులు రాజేశ్ అన్నారు. బుధవారం విద్యార్థులకు ఫీజు రియంబర్స్‌మెంట్ విడుదల చేయాలని, బస్‌పాస్ ఛార్జీలను తగ్గించాలని కోరుతూ మినిస్టర్స్ క్వార్టర్స్ వద్ద శాంతియుతంగా చేస్తున్న ముట్టడిలో పాల్గొన్న పీడీఎస్‌యూ నాయకులను అక్రమంగా అరెస్టు చేశారన్నారు. రాష్ట్రంలో ఫీజు రియంబర్స్‌మెంట్ విడుదల కాకపోవడంతో ఎంతో మంది విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారని అన్నారు. అంతే కాకుండా దూరప్రాంతాలకు వెళ్లి చదువుకునే విద్యార్థుల బస్‌పాస్‌ల విషయంలోనూ అధికంగా వసూళ్లు చేయడం వల్ల విద్యార్థులు ఇళ్లకే పరిమిత మవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యలను పరిష్కరించాలని పీడీఎస్‌యూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శాంతియుతంగా ఆందోళన చేస్తుంటే అరెస్టులు చేయడం ఎంతవరకు సమంజసమని ఆగ్రహం వ్యక్తం చేశారు. అరెస్టు చేసిన నాయకులను వెంటనే విడుదల చేయాలని లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపట్టి ప్రభుత్వ వైఖరిని ఎండగడుతామన్నారు. ఈ సందర్భంగా ప్రదర్శన నిర్వహించి రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. జిల్లా నాయకులు యాసరపు తరుణ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మండల నాయకులు సతీశ్, విష్ణు, సందీప్, కిరణ్, కృష్ణ, మురళి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ నాయకుల అరెస్టు

**జఫర్‌గడ్, ఆగస్టు24, ప్రభాతవార్త:** బీజేపీ పార్టీకి చెందిన బొజ్జపల్లి సుభాష్, పెరుమాండ్ల వెంకటేశ్వర్లు దీక్ష చేపట్టాలని పదిమందితో జఫర్‌గడ్‌కు వస్తున్నారనే సమాచారంతో పోలీసులు ముందస్తుగా బీజేపీ నాయకులను అరెస్టుచేశారు.




# ఇల్లెందు వార్త

## కౌన్సిలర్ స్వప్నకు మాతృవియోగం



**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:** ఇల్లెందు పురపాలక 19వ వార్డు కౌన్సిలర్ పత్తి స్వప్న తల్లి బల్లెం మరియమ్మ అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో వైద్యం అందించినప్పటికీ ఆరోగ్య పరిస్తితి మరింత క్షీణంచడంతో మృతి చెందారు. విషయంతెలుసుకున్న మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు, కమిషనర్ అంకుశ్ షావళి, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ దిండిగాల రాజేందర్, కౌన్సిలర్లు మృత దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. ఈ మేరకు కౌన్సిలర్ పత్తి స్వప్న కుటుంబాన్ని ఓదార్చి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

## శెట్టిపల్లిలో టీబిపై ప్రజలకు అవగాహన



**గుండాల, ప్రభాతవార్త:** గుండాల మండలం శెట్టిపల్లిలో ప్రజలకు టిబిపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక హెల్త్‌క్యాంపును బుధవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి, డీటీసీవో ఆదేశాల మేరకు హెల్త్ క్యాంపును ఏర్పాటు చేసినట్లు పీహెచ్‌సీ వైద్యాధికారి రవిచంద్ తెలిపారు. హెల్త్ క్యాంపుకు వచ్చిన వారి నుంచి 20 స్పుట్ శ్యాంపిల్స్‌ను, 12 రక్తపుతలను సేకరించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా టీబి వ్యాధికి సంబందించిన వ్యాధి లక్షణాలను, వాటి నివారణకు పలు సలహాలు, సూచనలను అందించారు. ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ హెల్త్ క్యాంపులో సీహెచ్‌వో పద్మ, ఎస్‌టీఎస్ శంకర్, సరువన్, ఏఎన్ఎం అరుణా, ధనమ్మ,మీనా, బిక్షా, ఆశాలు సమ్మక్క తదితరులు పాల్గొన్నారు.

## అధికారులతో ఛైర్మన్ సమీక్షా సమావేశం

**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:** ఇల్లెందు పురపాలక ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వ ర్‌రావు అధికారులతో బుధవా రం మున్సిలప్ సమావేశ మందిరంలో కమిషనర్ అంకుశ్‌షావళి, డీఈ రామకృష్ణ ల తో కలసి వివిధ విభాగాల అధికారులతో మాట్లాడారు. పట్టణంలో పారిశుద్ద్య సమస్యలు తలెత్తకుండా చూడాలని, తాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు భాద్యతాయుతంగా పనిచేయాలన్నారు. ప్రతి వార్డులో ఉన్న విద్యుత్తు స్తంభాలకు లైట్లు ఉన్నాయా లేదా అని పరిశీలించి లేని చోట అమర్చాలన్నారు. పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న గృహాలకు అనుమతులు ఉన్నాయా లేదా పరిశీలిం చాలని, ఇల్లీగల్ పంపు కనెక్షన్లను రెగ్యులరైజ్ చేయాలన్నారు. నూతనంగా నిర్మించిన వెండర్ జోన్ విషయంలో ఇంతవరకు ఎందుకు కేటాయిం చలేదని అధికారులపై అసహనం వ్యక్తం చేశారు. వెంటనే అర్హులైన వారికి వాటిని కేటాయించ ాలని ఆదేశించారు. ఇంటి, పంపు ట్యాక్స్‌లను వార్డుల వారీగా బృందా లుగా ఏర్పడి వసూళ్లు చేయాలని పేర్కొన్నారు. విధుల్లో ఎవ్వరూ అలస త్వం వహించొద్దని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏఈ శంకర్, జూని యర్ అకౌంట్ ఆఫీసర్ శ్రీనివాస్‌రెడ్డి, టౌన్ ప్లానింగ్ అధికారి అవినాశ్, శానిటేషన్ ఎస్ఐ రామకృష్ణ, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

# అధికార టిఆర్ఎస్ ఎంపిటిసిల అసంతృప్తి

## పార్టీకి ముగ్గురు ఎంపిటిసిల రాజీనామా



**అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:**
పార్టీలో తమకు సముచిత స్థానం లేదని, గులాజీ జెండాను నమ్ముకున్న నిజమైన కార్యకర్తలకు న్యాయం చేయలేక పోతున్నామని, మండల, గ్రామ స్థాయి నాయకుల తీరుపై మండలంలోని అధికార తెరాస పార్టీ ఎంపిటిసిలు అసంతృప్తి వ్యక్తం చేశారు. మండలంలోని గుమ్మడవల్లి ఎంపిటిసి వల్లెపు తిరుపతిరావు, నారాయణపురం ఎంపిటిసి పాయం రమేష్, బచ్చువారిగూడెం ఎంపిటిసి పద్దం కుమారిలు అసహనం వ్యక్తం చేస్తూ మండల అధ్యక్షులు బండి పుల్లారావుకు తమ రాజీనామ లేఖలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెరాస నాయకులు వారి స్వార్థం చూసుకుంటూ క్రిందిస్థాయి కార్యకర్తలను పట్టించుకోవడం లేదని, తెరాస ఎంపిటిసిలకు గుర్తింపు లేదని దీంతో కార్యకర్తలకు న్యాయం చేయలేకపోతున్నామని, కార్యకర్తలకు ఏదన్న సమస్య వస్తే మండలంలో ఆదుకునే వారే లేరన్నారు. నిజమైన గులాబి కార్యకర్తకు అవమానాలు జరుగుతున్నాయని, ఇతర పార్టీల నుండి వచ్చి సభ్యత్వం లేని నాయకులు కూడా పెత్తనం చెలాయిస్తున్నారని వాపోయారు. పార్టీ సమావేశాలు, పార్టీ కార్యక్రమాలు లేవని, ఎవరు ఏ పార్టీయో తెలియని పరిస్థితి నెలకొందని అసలు మండలంలో టిఆర్ఎస్ పార్టీని బ్రతికించే మండల నాయకులేరని, నియోజకవర్గంలో కూడా ఇదే పరిస్థితి నెలకొందని పేర్కొన్నారు. ఈ రాజీనామా పత్రాన్ని అంగీకరించాలని కోరారు.

## పాఠశాలలను పరిశీలించిన నాగమణి



**అశ్వారావుపేట అర్బన్, ఆగస్టు 24 ప్రభాతవార్త:**
స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలతో పాటు మండలంలోని అచ్యుతాపురం, నారాయణపురం, గుమ్మడవల్లి, మామిళ్ళవారిగూడెం పాఠశాలలను విద్య,వైద్య జిల్లా పరిషత్ కమిటీ సభ్యురాలు సున్నం నాగమణి బుధవారం సందర్శించారు. ఆయా పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు లేక ఎఫ్ఎసి ప్రధానోపాధ్యాయులు ఉన్నారని, అదే విధంగా మైనార్టీ, బిసి బాలుర పాఠశాలలో మౌలిక వసతుల సమస్యలను గుర్తించారు. ఈ సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్తానని అన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా ఓబిసి అధ్యక్షుడు తుమ్మా రాంబాబు, హెచ్ఎంలు నర్సింహారావు, సిఆర్పి ప్రభాకరాచార్యులు, రత్నకుమారి, మల్లిఖార్జునరావు, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## పింఛన్లపై వస్తున్న ప్రచారంలో వాస్తవం లేదు:ఎంపిడిఓ

**అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 24 ప్రభాతవార్త:**
57సంవత్సరాలు నిండిన వారు వృద్ధాప్య పింఛను కోసం దరఖాస్తు చేసుకోవాలని కొన్ని సోషల్ మీడియాల్లో జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదని ఎంపిడిఓ విద్యాధర్‌రావు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇట్టి విషయంలో ఉన్నతాదికారుల నుండి ఎటువంటి ఆదేశాలు లేవని వచ్చినచో అధికారికంగా తెలియజేయడం జరుగుతుందని, ఎటువంటి అనధికార ప్రకటనలకు మండల పరిషత్ కార్యాలయానికి సంబంధం లేదని ఆయన తెలిపారు.

## సర్వాయిపాపన్న ఆశయాలను కొనసాగించాలి

**దుగ్గొండి, ఆగస్టు 24, ప్రభాతవార్త**
సర్దార్ సరా ్వయిపాపన్న ఆశయాలను కొనసాగించాలని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ మండల అధ్యక్షుడు తడుక కొమురయ్యగౌడ్ అన్నారు. మల్లంపల్లిలో బుదవారం సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. గౌడ కులస్తులు హక్కుల సాధన కోసం నిరంతరం పాటుపడాలన్నారు. ఈకార్యక్రమంలో కక్కెర్ల రాజుగౌడ్, మురళి, శ్రీనివాస్‌గౌడ్, పొగాకు మోహన్‌గౌడ్, పొగాకు రమేష్‌గౌడ్, కక్కెర్ల రాజుగౌడ్, బూర రాజుగౌడ్, గైని రాములు గౌడ్, సదానందం గౌడ్, గుండెబోయిన రాజేష్‌గౌడ్, ఏరుకొండ కొమురయ్యగౌడ్, బూర్గు అశోక్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

## మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**నెక్కొండ, ఆగస్టు 24, ప్రభాతవార్త**
పెద్దకోర్పోలు గ్రామానికి చెందిన గైరాజు వారం రోజుల క్రితం కుటుంబ సభ్యులతో ఆత్మ హత్య చేసుకోగా తనతో చదువుకున్న 2005-2006వ పదో తరగతి స్నేహితులు అందరు కలిసి తోచిన సహాయం చేసి మృతిచెందిన రాజు కూతురు శాన్వి పేరు మీద 60 వేలు ఫిక్స్‌డు డిపాజిట్‌చేశారు. ఈ కార్యక్రమంలో సద్దాం, ఎం.రంజిత్‌కుమార్, రఘు, రాజు, అనిల్, రాము, దేవేందర్,సందీప్ రాజశేఖర్, రవి, అశోక్, శ్రీను, నవీన్, అక్బర్, రాజు, సిందూజ, పాల్గొన్నారు.

## న్యూట్రిగార్డెన్ ప్రతీ కేంద్రంలో పెంచాలి:సిడిపిఓ

## గర్భవతులకు సామూహిక సీమంతాలు



**అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 24 ప్రభాతవార్త:**
ప్రతీ అంగన్‌వాడీ కేంద్రంలో న్యూట్రిగార్డెన్ పెంచాలని అశ్వారావుపేట సిడిపిఓ రోజారాణి పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని గాండ్లగూడెంగ్రామంలో జరిగిన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈక్రమంలో కేంద్రం పరిధిలోని పలువురు గర్భవతులకు సామూహిక సీమంతాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ తల్లులు, గర్భవతులు, చిన్నారులు కేంద్రాల్లో అందించే పౌష్టికాహారం తప్పకుండా తీసుకోవాలని అన్నారు. న్యూట్రిగార్డెన్ కేంద్రాల్లో పెంచాలని అన్నారు. అనంతరం గాండ్లగూడెంలో గల మూడు అంగన్‌వాడీ కేంద్రాలను పరిశీలించి రికార్డులను, పిల్లల హాజరును, ఇతర అంశాలను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈకార్యక్రమంలో సూపర్‌వైజర్ పద్మావతి, సెక్రటరీ నాగేశ్వరావు, అంగన్‌వాడీ కార్యకర్తలు ఆదిలక్ష్మి, రాములమ్మ, రోజమ్మ, గర్భవతులు, బాలింతలు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## 31వ రోజుకు చేరిన విఆర్ఎల నిరసన



**అశ్వారావుపేట టౌన్, ఆగస్టు 24 ప్రభాతవార్త:**
పలు డిమాండ్‌ల సాధనకై రాష్ట్ర జెఎసి పిలుపు మేరకు మండలంలోని విఆర్ఎలు చేస్తున్న నిరవధిక సమ్మె బుధవారం నాటికి 31వ రోజుకు చేరుకుంది. ఈ క్రమంలో విఆర్ఎలు తమ నిరసనలో బాగంగా ప్రదాన రహదారిపై బిక్షాటన చేస్తూ తమ ఆవేదనను వెలిబుచ్చారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ తమ న్యాయమైన డిమాండ్‌లను వెంటనే పరిష్కరించాలని, ముఖ్యమంత్రి కెసిఆర్ అసెంబ్లీలో ఇచ్చిన హామీ అమలు చేయాలని, విఆర్ఎలకు పే స్కేల్ జీవో అమలు చేయాలని, 55 సంవత్సరాలు నిండిన వారికి వారసత్వ ఉద్యోగాలు కల్పించాలని, పదోన్నతలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విఆర్ఎలు ఊకే రమేష్, ఎస్ రాము, నాగేశ్వరావు, రామారావు, నాగలక్ష్మి పాల్గొన్నారు.




## తుమ్మలను కలిసిన పూసుకుంట యువకులు



**దమ్మపేట, ఆగస్టు 24 ప్రభాతవార్త:**
మండల పరిధిలోని పూసుగుంట గ్రామానికి చెందిన యువకులు తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును బుధవారం కలవడం జరిగింది. మారుమూల గ్రామమైన పూసుకుంటలో మంజూరి కాబడిన రోడ్డుని అటవీ అధికారుల ద్వారా క్లియరెన్స్ ఇప్పించేందుకు గాను తుమ్మల స్వగ్రామం గండుగులపల్లిలో యువకులు కలిసి తమ గోడును విన్నవించుకున్నారు. కాగా ఈ విషయంపై స్పందించిన తుమ్మల వినాయక చవితి అయిన తరువాత సిసిఎస్, కలెక్టర్‌లతో మాట్లాడి సమస్యను పరిష్కరించి గ్రామంలో కలెక్టర్‌తో సమావేశం ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి పైడి వెంకటేశ్వరావు, ఎంపిటిసి సోడెం మహాలక్ష్మి, గంగరాజు, పూసుకుంట సర్పంచ్, ఉప సర్పంచ్, ఆర్లపెంట సర్పంచ్ వంకా ముత్యాలరావు, యువకులు పాల్గొన్నారు.

## న్యూట్రిషన్ కిట్‌లు పంపిణీ చేసిన ఎంపిపి



**దమ్మపేట, ఆగస్టు 24 ప్రభాతవార్త:**
ఐసిడిఎస్ ఆద్వర్యంలో 8 సంవత్సరాల నుండి 14 సంవత్సరాల లోపు గల కిషోర బాలికలను ఏర్పాటు చేసిన న్యూట్రిషన్ కిట్‌లను స్తానిక ఎంపిపి సోయం ప్రసాద్ చేతుల మీదుగా పలువురికి అందజేశారు. బుధవారం దమ్మపేట పంచాయతీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో 42 మంది బాలికలకు నెలకు సరిపడ కిట్‌లను అందజేయడం జరిగింది. ఈ సందర్బంగా సిడిపిఓ జ్యోతి మాట్లాడుతూ మద్యలో చదువు మానేసిన బాలికల కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన న్యూట్రిషన్ కిట్‌లను బాలికల శ్రేయస్సు కోసం అందించడం జరుగుతుందని ఆమె తెలిపారు. దీని వలన బాలికలకు భవిష్యత్‌లో రక్తహీనతలు సంభవించకుండా వివాహ అనంతరం అనారోగ్య సమస్యలు రాకుండా పోషకాలు కలిగిన న్యూట్రిషన్ కిట్‌లను ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి దారా మల్లిఖార్జునరావు, సర్పంచ్ ఉయ్యాల చిన్నవెంకటేశ్వరావు, వైద్యాదికారిని డాక్టర్ మాధురి, పోషక అబియాన్ సిబ్బంది శ్రీకాంత్, రవీంద్ర, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆసరా దరఖాస్తు దారులకు ఎంపిపి సూచన

**అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 24 ప్రభాతవార్త:**



ఆసరా పింఛను కోసం దరఖాస్తు చేసుకునే వారికి స్థానిక ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి బుధవారం ఓ ప్రకటన విడుదల చేశారు. మంగళవారం నాడు 57 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరూ పింఛన్ల కొరకు మీసేవ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోమని చెప్పడం జరిగిందని అయితే కొన్ని అనివార్య కారణాల వలన మీ సేవలో ఆన్‌లైన్ వెబ్‌సైట్ ఓపెన్ అవ్వకపోవడం వలన ఆన్‌లైన్ చేయడం కుదరదని కావున తదుపరి దరఖాస్తు చేసుకునేందుకు తెలియజేయడం జరుగుతుందని దీనిని గమనించాలని కోరారు.

## 26న సిద్ధి సంస్మరణ సభ :

వైరా,ఆగస్ట్24,ప్రభాతవార్త:

సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి, ఉమ్మడి ఖమ్మం జిల్లా మాజీ కార్యదర్శి సిద్ధి వెంకటేశ్వర్లు ఈ నెల21వ తారీఖున హైదరాబాద్‌లో అనారోగ్యంతో మృతి చెందిన విషయం విధితమే. సిద్ధి వెంకటేశ్వర్లు సంస్మరణ సభను వైరా పార్టీ కార్యాలయం ఈ నెల26వ తారీఖున శుక్రవారం ఉదయం 10.30 గంటలకు ఏర్పాటు చేయనైందని సిపిఐ మండల కార్యదర్శి యామాల గోపాలరావు పేర్కొన్నారు. ఈ సంస్మరణ సభలో జిల్లా నాయకులు ప్రసంగిస్తారని, ఈ సంస్మరణ సభకు సిపిఐ మండల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని సిద్ధి వెంకటేశ్వర్లుకు ఘనమైన నివాళి అర్పించాలని గోపాలరావు కోరారు.

## నేడు చెక్కుల పంపిణీ

వైరా,ఆగస్ట్24,ప్రభాతవార్త:

వైరాలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఉదయం 10గంటలకు వైరా శాసనసభ్యులు లావుడ్యా రాములునాయక్ చేతుల మీదుగా వైరా రూరల్, టౌన్‌కి సంబంధించిన సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను అందజేస్తారని టిఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి వైరా మండల ప్రజాప్రతినిధులు, మండల నాయకులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, గ్రామశాఖ అధ్యక్షులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా కోరారు.

## కామేపల్లి మండల ఉపాధ్యాయుడు జిల్లా విజేత

కామేపల్లి,ఆగస్టు 24, ప్రభాతవార్త :

ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో బుధవారం జరిగిన ఆల్ ఇండియా సవిల్ సర్వీసెస్ జిల్లా స్దాయి టోర్నమెంట్‌లో గోపాలపురం, పింజరమడుగు ఉపాధ్యాయుడు క్యారం టి రామచంద్రరాజు, క్యారం సింగిల్స్ విజేతగా నిలిచి రాష్ట్ర పోటీలకు ఎంపికైనట్లు జిల్లా యువజన క్రీడాధికారి పరందామరెడ్డి తెలిపారు. మండల విద్యాధికారి జయరాజు, పలువురు ఉపాద్యాయులు రాజుకి అభినందనలు తెలిపారు.

## నేడు కొత్తలింగాల కోట మైసమ్మ ఆలయం హుండీ లెక్కింపు

కామేపల్లి, ఆగస్టు 24 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం కొత్తలింగాల కోట మైసమ్మ ఆలయం హుండీని గురువారం ఉదయం 10.30గంటలకు లెక్కిస్తున్నట్లు ఆలయ నిర్వహణ అధికారి నల్లమోతు శేషయ్య బుధవారం తెలిపారు.దేవాదాయ ధర్మాదాయ శాఖ పర్యవేక్షణ అధికారి సమక్షంలో భక్తులు, గ్రామస్తులు, పాలకవర్గ సభ్యులు,అధికారుల సమక్షంలో లెక్కింపు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

## విద్యార్థిఆత్మహత్యపై సమగ్ర దర్యాప్తు జరపాలి

కారేపల్లి, ఆగస్టు 24, ప్రభాతవార్త

బాసర ట్రిపుల్ ఐటిలో ఇంజనీరింగ్ చదువుతున్న గిరిజన విద్యార్ది సురేష్ రాథోడ్ ఆత్మహత్యపై సమగ్ర దర్యాప్తు జరిపించాలని తెలంగాణా గిరిజన సంఘం జిల్లా ప్రదానకార్యదర్శి భూక్యా వీరభద్రం అన్నారు కారేపల్లిలో బుధవారం ఆయన మాట్లాడుతూ గ త కొంతకలంగా బాసర ట్రిపుల్ ఐటిలో కనీస సౌకర్యాలు లేక విద్యార్దులు ఆందోళన చేస్తున్న విషయం విదితమేనన్నారు. గత కొంతకాలంగా రాథోడ్‌ను పోలీసులు వేదింపులకు గురిచేస్తున్నారని కేసులు పెడతామని బెదిరించటం వల్లనే ఆత్మహత్య చేసుకున్నాడని వారి తల్లిదండ్రులు ఆరోపించారన్నారు రాష్ట్ర ప్రభుత్వం సిట్టింగ్ జడ్జితో సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలికితీసి దోషులను కఠినంగా శిక్షించాలని కోరారు

## వీల్‌చైర్ వితరణ, ఆర్థిక సహాయం




వైరా,ఆగస్ట్24,ప్రభాతవార్త:

గ్రేట్ విజన్ అధ్యక్షులు లయన్ డాక్టర్ శ్రీధర్‌గౌడ్ ఆధ్వర్యంలో లయన్ కొమ్మినేని భారతి, శివప్రసాద్ దంపతుల కూతురు లక్షితా పుట్టినరోజు సందర్భంగా గండగలపాడుకు చెందిన రిక్షా కార్మికుడు పూర్ణకంటి నాగమల్లు రూ.5వేలు ఆర్థిక సహాయం అందించారు. 6వ వార్డు కౌన్సిలర్ లయన్ లగడపాటి లక్ష్మీరాజ్యం ఆర్థిక సహాయంతో పెద్దకోరుకొండకి చెందిన దివ్యాంగుడు దుగ్గిరాల అంజిబాబుకు వీల్‌చైర్ అందించారు. ఈ సందర్భంగా పిడిజి లయన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ సమాజంలో ఆర్థికంగా ఉన్నవారు నిరుపేదలను ఆదుకునేందుకు ముందుగా రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిఎంటి కోఆర్డినేటర్ వుంద్రు శ్యామ్‌బాబు, జెడ్‌సి లగడపాటి ప్రభాకర్‌రావు, సెక్రటరీ తోటకూర శ్రీకాంత్, ట్రెజరర్ గంగవరపు కిషన్, వుంద్రు వరలక్ష్మి, సూతకాని శ్రీకాంత్, ఉయ్యూరు రామకృష్ణ, చెరుకూరి శ్రీనివాసరావు, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.




## బాధిత కుటుంబానికి బియ్యం వితరణ



కారేపల్లి, ఆగస్టు 24, ప్రభాతవార్త

సింగరేణి మండలం బిక్యాతండా, తులస్యాతండాలలో ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన వాంకుడోతు భద్రి, లాకావత్ మంగ్లీ కుటుంబాలకు తెరాస నేత సపావట్ నాగులు బియ్యాన్ని వితరణగా అందజేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, మండల కోఆప్షన్ సభ్యులు ఎండి హనీఫ్, వాంకుడోతు కమిలి, భూక్యా రాములు, బానోతు శ్రీను, బద్రు, లాకావత్ మాన్‌సింగ్, కోట నంద,వాంకుడోతు రమేష్ పాల్గొన్నారు.

## రైల్వేగేటుతో ఇక్కట్ల పాలవుతున్న ప్రజలు



కారేపల్లి, ఆగస్టు 24, ప్రభాతవార్త

కారేపల్లి -మాదారం రహదారి మార్గంలో కారేపల్లి సమీపంలో గల రైల్వే గేటు కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నారు. ప్రతి నిత్యం ఈ మార్గం ద్వారా ఖమ్మం ,మాదారం వరకు బస్‌సర్వీసుల వరకు, మహబూబాబాద్ , కొత్తగూడెం భద్రాద్రిజిల్లాల వరకు ఈ మార్గం ద్వారా రాకపోకలు కొనసాగతునా న్నరు. ఈ మార్గం ద్వారా ప్రతి రోజు బొగ్గు రవాణ జరుగుతుండటంతో రైల్వే గేటు మూస్తారు. ఈ క్రమంలో వాహనదారులకు ఇబ్బందికరంగా మారుతుంది. గత కొన్నేళ్లుగా ఈ ప్రాంత ప్రజలు అండర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని కోరుతున్నా రైల్వే శాఖ మాత్రం పట్టించుకోవడం లేదు. మాదారం ఇతర గ్రామాల నుండి ప్రతి రోజు విద్యార్దులు కారేపల్లి, ఖమ్మం ప్రాంతాలకు ఉదయం సమయంలో ఆర్టీసి బస్సుల ద్వారానే ప్రయాణం చేస్తూ ఉంటారు. విద్యార్దులు పాఠశాలలకు రైల్వే గేటు వల్ల ఆలస్యం జరుగుతుంది. ఇప్పటికైనా రైల్వే అధికారులు స్పందించి సమయపాలన పాటించటంతోపాటు అండర్ బ్రిడ్జి ఏర్పాటుకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది

## సునితకు న్యాయం జరగాలి

కారేపల్లి, ఆగస్టు 24, ప్రభాతవార్త



గత 6 రోజులుగా తన బర్త సముద్రాల వేణును అప్పజెప్పాలని కారేపల్లిలో భర్త ఇంటిముందు దీక్ష చేస్తున్న సునీతకు న్యాయం జరగకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని వివిధ మహిళా సంఘాల ప్రతినిధులు అన్నారు. బుధవారం సునీత చేపట్టిన దీక్ష వద్దకు మహిళా ప్రతినిదులు వచ్చి సంఘీబావం తెలిపారు ఈ సందర్భంగా తెరాస మహిళా సంఘ మండల ఉపాధ్యక్షురాలు పప్పుల నిర్మల మాట్లాడుతూ మోసం చేసి పోయిన తన భర్త వేణును అప్పగించాలని గత ఆరు రోజులుగా దీక్ష చేస్తున్న సునీతకు ఎవరూ పట్టించుకోవడం లేదని విమర్శించారు. సునీతకు న్యాయం జరిగేవిధంగా పోలీసులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకురాలు కొండబోయిన ఉమావతి , పివోడబ్ల్యు నాయకురాలు ఏనుగు జానకి, బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు సుజాత, పలువురు మహిళా ప్రతినిదులు పాల్గొన్నారు.

# నేడు మాసశివరాత్రి





వైరా,ఆగస్ట్24,ప్రభాతవార్త:

శివరాత్రి అనగా శివుని జన్మదినం(లింగోద్భవం) అని అర్థం. శివుని జన్మతిధిని అనుసరించి ప్రతినెలా జరుపుకునేదే మాస శివరాత్రి. మహాశివుడు లయ కారకుడు లయానికి(మృత్యువునకు) కారకుడు కేతువు అమావాస్యకు ముందు వచ్చే చతుర్ధశి సమయంలో చంద్రుడు క్షీణించి బలహీనంగా ఉంటాడు. చంద్రోమా మనస్సో జాత: అనే సిద్ధాంతము ప్రకారము ఈ చంద్రుడు క్షీణ దశలో ఉన్నప్పుడు జీవులపై ఈ కేతు ప్రభావము ఉండటం వలన వారి వారి ఆహారపు అలవాట్లపై ప్రభావం చూయించడం వలన జీర్ణ శక్తి మందగిస్తుంది. తద్వారా మనస్సు ప్రభావితమవుతుంది. మాసశివరాత్రి నాడు సశాస్త్రీయంగా ఉపవాసము ఉండి సాధ్యమైనంత మేర ఎక్కువగా నీరు త్రాగుతూ గడపాలి. దగ్గరలోని శివాలయ దర్శనం చేయాలి. అవకాశం ఉన్నవారు వారి శక్తి మేర 3,5,11,18, 21,54,108 ఇలా ప్రదక్షిణలు చేయవచ్చు. అదేవిధంగా ఈ రోజు ప్రదోషవేళ శివునకు మారేడు దళములతో లేదా కనీసము గంగా జలముతో అభిషేకాది అర్చనలు చేయడం మంచిది. ఇవేమి చేయడానికి అవకాశములేని వారు ఆరోగ్యవంతులు అలాగే గృహములో అశౌచ దోషము లేనివారు ఈ రోజు ఉపవాసము ఉండి మూడు పూటల చల్లని నీటితో స్నానం చేయాలి. మంచం మీద కాకుండా నేలపై పడుకోవాలి. మెడలో ఎవరికి నచ్చిన రుద్రాక్షను వారు దరించాలి. దీపాలను పడమర దిక్కున వెలిగించి ఓం నమ: శివాయ అనే పంచాక్షరి మంత్రాన్ని 108 సార్లు జపించాలి. ఇలా చేసిన వారికి పాపాలు పోయి వారికి కైలాస ప్రాప్తి లబిస్తుందని విశ్వసిస్తారు. శివుడికి ఆలయాల్లో పంచామృతాలతో అభిషేకం చేస్తే ఈతి బాధలు తొలగిపోతాయి. దారిద్ర్యం దరిదాపులకు కూడా రాదని చెబుతారు. తెలిసి గాని తెలియక గాని, భక్తితో గాని, గర్వంతో గాని ఈ రోజు ఎవరైతే స్నానం, దానం, ఉపవాసం, జాగారం మొదలై నవి చేస్తారో వారికి శివ సాయిజ్యం తప్పక లభిస్తుందని పురాణాలు చెబుతున్నాయి.

### అసలు ఈ రోజున ఏం చేయాలి?

శివుడికి ఈ రోజును ప్రీతిపాత్రమైన రోజుగా చెపుతారు.ఈ రోజున శివుడికి అభిషేకాలు, పూజలు చేయడం వలనకోరిన కోర్కెలు నెరవేరుతాయి అని ప్రతీతి. ఉదయం కాని సాయంకాలం శివునికి అభిషేకం చేయాలి. తరువాత పాయసాన్ని నివేదన చేయాలి. ఉపవాసం ఉండదలచిన వారు ఉదయం నుంచి ఉపవాసం ఉండి శివనామ స్మరణ చేస్తూ సాయంకాలం ప్రదోష సమయంలో శివునికి అభిషేకం చేయాలి. విష్ణువుకి అలంకారం అంటే ప్రీతి, శివునికి అభిషేకం అంటే ప్రీతి. కావున శివునికి రుద్రంతో కని, నమక, చమకాలతో కాని ఈ రోజున అభిషేకం చేయాలి. అలాగే ప్రదోష పూజలు అన్నా కూడా శివుడికి చాలా ప్రీతికరం. అభిషేకానంతరం, బిల్వాష్టోత్తరం చెపుతూ బిల్వ దళాలను శివునికి అర్పించాలి. ఇవి ఏమి చేయకున్నా కనీసం ఉదయం నుంచి ఉపవాసం ఉండి సాయంకాలం శివాలయానికి వెళ్లి దీపారాధన చేసి పంచాక్షరీ మంత్రమైన ఓం నమ: శివాయను జపించడం కూడా మంచిది. ఎవరి స్తోమతను అనుసరించి వారు పరిహారాలు చేసుకోవాలి. ప్రదోషకాలంలో శివుడు తాండవం చేస్తూ ఉంటారని పురాణ వచనం. ఈ సమయంలో పార్వతీదేవి బంగారు సింహాసనంపై ఆసీసురాలై ఉంటుందంట. లక్ష్మీదేవి పాట పాడుతూ ఉంటే శ్రీమహావిష్ణువు మద్దెల వాయిస్తూ ఉంటాడు. మొత్తం త్రిమూర్తులు అందరూ ఒకేచోట ఈ సమయంలో ఉంటారని చెబుతారు. కావున ఈ ప్రదోషకాలంలో శివుని నామాన్ని స్మరించినా ఆయనకి పూజాభిషేకాలు నిర్వహించినా మహా పుణ్యమని మనోభిష్టాలు నెరవేరుతాయని చెప్పబడుతుంది. అందువలన మహాశివరాత్రి రోజున ఉపవాస, జాగారాలు చేయాలనే నియమాన్ని పాస్తూ ప్రదోష కాలంలో శివుని ఆరాధించాలి.

# నియోజకవర్గంలో లక్ష మందికి రైతు బంధు, పెన్షన్లు

**- సంక్షేమ పథకాలు నిలుపుదలకు బీజేపీ కుట్ర -కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే సండ్ర**





*సత్తుపల్లి, ఆగస్టు 24, ప్రభాతవార్త:* రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమమే ధ్యేయంగా సత్తుపల్లి నియోజకవర్గంలో రైతు బంధు, పెన్షన్లు కళ్యాణ లక్ష్మీ, షాదీముబారక్ లక్ష మంది లబ్ధిదారులకు ప్రభుత్వం సహాయం అందిస్తుందని ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అన్నారు. ముఖ్య మంత్రి కేసీఆర్ ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకా లను స్వయంగా ఆయా గ్రామాలకు వెళ్లి లబ్ధిదారులకు అందించే వినూత్న కార్యక్రమానికి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య బుధవారం రామాన గరం గ్రామంలో ప్రారంభించి మండలంలో 13 గ్రామాలకు పైగా లబ్ధిదారులకు చెక్కులు అందించడం జరిగింది. చెక్కుల పంపిణీ అనంతరం రామానగరం, గంగారం, పాకలగూడెం, బేతుపల్లి, తాళ్లమడ, కాకర్ల పల్లి, కిష్టారం తదితర గ్రామాలలో కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబాకర్ 72 మంది లబ్ధిదారులకు రూ. 72 లక్ష ల ఎనిమిది వేల 350 అనంతరం ఆడబిడ్డలకు సోదరుడిగా ఇళ్లకు వెళ్లి చెక్కుతో పాటు చీరలను కూడా అందజేయడం జరిగింది. ముఖ్యమంత్రి కేసీఆర్ నూతనంగా 57 సంవత్సరాలు నిండిన వారికి నూతనంగా ప్రవేశ పెట్టిన సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలో 11 వేల మందికి లబ్ధి చేకూరిందని ఎమ్మెల్యే సండ్ర అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో ప్రవేశ పెట్టని సంక్షేమ పథకాలు రైతు బంధు, రైతు భీమా, ఉచిత విద్యుత్, కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబాకర్, ఒంటరి మహిళలు, వితంతువు, వృధ్యాప్య పింఛన్లు, తదితర ప్రజా సంక్షేమ పథకాలు ప్రజలకు నిర్విరామంగా అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అని ఎమ్మెల్యే సండ్ర అన్నారు. రాష్ట్రంలో దిగ్విజయంగా కొనసాగుతున్న ఎపేదల సంక్షేమ పథకాలను నిలుపుదల చేయడానికి బీజేపీ కుట్ర పన్నుతుందని ఈ కుట్రను ప్రజలు తిప్పి కొట్టాలని ఎమ్మెల్యే సండ్ర అన్నారు . సంక్షేమ పథకాలతో పాటు ప్రజల ఆరోగ్యమే ధ్యేయంగా దాదాపు 50 సంవత్సరాల క్రితం నాటి ముఖ్య మంత్రి మర్రి చెన్నారెడ్డి కట్టించిన హాస్పిటల్ శిథిలావస్థలో ఉండగా, దాని స్థానంలో 100 పడకల ఆస్పత్రిని ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి తో సత్తుపల్లిలో మంజూరు చేయించి నిర్మాణాలు కొనసాగిస్తున్నామని ఆయన గుర్తు చేశారు. గతంలో ఎన్ని ప్రభుత్వాలు వచ్చినా ఈ హాస్పిటల్ గురించి పట్టించుకున్న నాధులే లేరని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి ప్రయోగాత్మక ంగా త్వరలో కిడ్నీ వాధ్యితో బాధ పడుతున్న పేషెంట్లకు డయాలసిస్ చేయించుకునే ప్రతి పేషెంట్‌కు నెలకు రూ. 2 వేలు అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారని అన్నారు. రాష్ట్రంలో పేదల అభ్యున్నతి కోసం రాజకీయా లకు అతీతంగా సంక్షేమ పథకాలు పొందుతున్న లబ్ధిదారులు ముఖ్యమంత్రి కేసీఆర్‌కు భవిష్యత్‌లో అండగా ఉంటూ ప్రభుత్వానికి చేయూతనం దించాలని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య గుర్తు చేశారు.

***గ్రామాలలో ఎమ్మెల్యే సండ్రకు బ్రహ్మరథం***

ప్రభుత్వం మంజూరు చేసిన కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్, పెన్షన్లు స్వయంగా లబ్ధిదారులకు అందించేందుకు మండలంలో ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య బుధవారం శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో రామానగరం, గంగారం, రామగోవిందాపురం, పాకలగూడెం, బేతుపల్లి, తాళ్లమడ, రుద్రాక్షిపల్లి, కాకర్లపల్లి, బుగ్గపాడు, యాతాలకుంట, చెరుకుపల్లి, కిష్టారం గ్రామాలలో ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యకు ఆయా గ్రామాల ప్రజలకు ఊరికి ఎదురేగా బ్యాండ్ మేళాలతో పూలతో స్వాగతం పలికారు. ఈ పర్యటన కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, కల్లూరు ఆర్డీఓ సూర్యనారాయణ, తహసీల్దార్ శ్రీనివాసరావు, ఎంపీపీ దొడ్డా హైమావతి శంకర్‌రావు, జజెడ్పిటీసీ రామారావు, ఆత్మ చైర్మన్ ఎస్. హరికృష్ణారెడ్డి, రైతు కన్వీనర్‌గాదె సత్యం, సర్పంచ్‌లు వేల్పుల కళావతి, మందపాటి శ్రీనివాసరెడ్డి, దుగ్గిరాల వాణి రవి, పాకలపాటి శ్రీనివాసరావు, రామగోవిందాపురం బీవీ శ్రీనివాసరావు, కంచర్ల రమాదేవి నాగేశ్వరరావు, పూసి చిలకమ్మ, బి. విజయ్, తాటి మోహన్‌రావు, ఇర్ప లలిత, కారం జయేందర్‌రావు, చెట్టుమాల రేణుకా ఈశ్వర్, టీఆర్ఎస్ మండల పార్టీ అద్యక్షులు యాగంటి శ్రీనివాసరావు, టీఆర్ఎస్ యూత్ అధ్యక్షలు వల్లభనేని పవణ్, సొసైటీ అధ్యక్షులు మందపాటి వెంకటరెడ్డి, తుమ్మూరు శ్రీరామ్ ప్రసాద్, ఎంపీటీసీలు పాలకుర్తి సునిత రాజు, దాసరి వెంకటరామిరెడ్డి, టీఆర్ఎస్ పార్టీ నాయకులు, పాల్గొన్నారు.




## నేడు మండలంలో ఆసరా పెన్షన్ల పంపిణి

*పెనుబల్లి, ఆగస్టు 24, ప్రభాతవార్త ::* నూతనంగా మంజూరు కాబడిన ఆసరా పెన్షన్లను ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య చేతుల మీదుగా గురువారం ఉదయం గం. 8.00ల నుండి మండల పరిధిలోని గ్రామపంచాయితీలలో పంపిణీ చేయనున్నట్లు ఎంపిడిఓ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం గం. 9.00లకు భవన్నపాలెంలో, గం. 10.00లకు పార్ధసారధిపురంలో, గం. 11.00లకు లింగగూడెంలో, గం. 12.00లకు ఎడ్లబంజర్‌లో, గం. 1.00కు గౌరారంలో, సాయంత్రం గం. 4.00లకు వియం. బంజర్ గ్రామాలలో ఆసరా పెన్షన్లు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. పింఛన్లు పొందేవారు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## ఉచిత డయాలసిస్ పరీక్షలు



*తల్లాడ, ఆగస్టు 24, ప్రభాతవార్త* తల్లాడ లయన్స్‌క్లబ్ అధ్యక్షులు దగ్గుల రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర ్యంలో బుదవారం తల్లాడ మండలం గాంధీనగర్ తండాలో 60 మందికి ఉచిత డయాబెటీస్ నిర్ధారణ పరీక్షలు చేసారు. ఈ కార్యక్రమంలో అద్యక్షులు మాట్లాడుతూ 60 మందికి పరీక్షలు చేయగా నలుగురికి షుగర్ ఉన్నట్లు నిరా ్ధరణ కావడంతో వారిని గవర్నమెంటు హాస్పిటల్‌కి వెళ్లి చూయించుకోవాల్సిందిగా తెలిపినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో డిసి పులబాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎలక్ట్రిషియన్ కుటుంబానికి రూ. 30 ఆర్థిక సాయం



*సత్తుపల్లి, ఆగస్టు 24, ప్రభాతవార్త:* మండల పరిధిలోని తాళ్లమడ గ్రామానికి చెందిన ప్రైవేటు ఎలక్ట్రిషియన్ జక్కంపూడి వేణు ఇటటీవల ఆనారోగ్యంతో మృతి చెందగా, ప్రైవేటు ఎలక్ట్రిషియన్ యూనియన్ వారు రూ. 30 వేలు ఆర్థిక సహాయాన్ని సమకూర్చి మృతుని కుటుంబానికి మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ చేతుల మీదుగా బుధవారం ఆర్దిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూనియన్ బాధ్యులు అబ్దుల్లా, జిన్ని, నరేష్, చిన్నోడు, శీలం కృష్ణారెడ్డి, చిన్ని చారి, పాల్గొన్నారు.

### ఒంటరి మహిళలు అభివృద్ధి చెందాలన్నదే

# బంధన్ సంస్థ ఉద్దేశ్యం

## ఒంటరి మహిళలకు చేయూత



*కల్లూరు, ఆగస్టు 24, ప్రభాతవార్త* ఒంటరి మహిళలు వారి ఆర్థిక పరిస్థితులు ఎలా ఉంటాయి, ఒంటరి మహిళలపై వారి కుటుంబాల్లో ఎంత మంది ఆధారపడి జీవిస్తున్నారు, ఇటువంటి ఒంటరి మహిళపై కల్లూరు బాల విద్యానికేతన్ పాఠశాలలో బుధవారం సర్వే నిర్వహించినట్లు ఎన్‌జీఓ బంధన్ సంస్థ మేనేజర్ కాంతారావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒంటరి మహిళలను సెలెక్ట్ చేసి వారికి వ్యాపారాలు చేసుకునేందుకు వారి బ్యాంక్ ఖాతాలలో రూ. 5 వేల కంటే అధిక మొత్తంలో నగదు ఉంటే అట్టి వారికి ఈ అవకాశం వర్తించదు అని స్పష్టం చేశారు. వారి కుటుంబంలో పిల్లలు కేవలం 15 సంవత్సరాలు ఉన్న వారికి మాత్రమే ఈ అవకాశం వర్తిస్తుందని తెలిపారు. ఎవరు అయితే సెలెక్ట్ అవుతారో వారికి వ్యాపారం చేసుకొనుటకు వారికి కాటాలు తదితర సామాగ్రి అందజేస్తామని తెలిపారు. ఇందులో వారికి వ్యాపారం అర్ధమయ్యేలా వారితో ఈ వ్యాపారాలు చేయిస్తారని తెలిపారు. అంతే కాకుండా 7 వారాలు వారి వెంట ఉండి వారానికి రూ. 200ల చొప్పున నగదు సంస్థ వారు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా సీఐ హనోక్ చేతుల మీదుగా సామాగ్రిని అందజేశారు. వ్యాపారం నిమిత్తం చెప్పుల దుకాణం, ఫ్యాన్సీ, కురగాయలు తదితర వ్యాపారాలు చేసుకొని అట్టి వ్యాపారంతో దినదినాభివృద్ధి చెంది కుటుంబాలను పోషించు కోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మేజర్ గ్రామపంచాయితీ కోఆర్డినేటర్ కాటేపల్లి రజనీకాంత్, ఏసి రమేష్, సీఓలు తదితరులు పాల్నొగ్నారు.

# స్కూల్ విద్యార్ధుల ప్రతిష్ఠాపన కార్యక్రమం

*కల్లూరు, ఆగస్టు 24, ప్రభాతవార్త* కల్లూరు లిటిల్ ఫ్లవర్ స్కూల్‌నందు బుధవారం నిర్వహించిన విద్యార్ధుల ప్రతిష్ఠాపన కార్యక్రమంలో సీఐ సీహెచ్. హనోక్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్ధులనుద్దేశించి మాట్లాడుతూ నాయకుడంటే నడిపించేవాడు, సేవకుడు అని స్నేహితుడు అందరికీ అందుబాటులో ఉండి అందరిని ప్రోత్సహించేవాడని, భావి భారత పౌరులుగా ఉన్నత విద్యను పొంది, గొప్ప ప్రయోజకులు కావాలని ఆకాంక్షించారు. అనంతరం స్కూల్ విద్యార్ధులకు నాయకత్వపు గుర్తులను అందించి



అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌సిఎం చర్చి ఫాదర్. జి. విజయభాస్కర్ ఓసిడి, యూనియన్ బ్యాంక్ మేనేజర్ ఆనంద్ భాస్కర్, ప్రముఖ వ్యాయామ ఉపాధ్యాయులు వీర రాఘవులు, సీఆర్‌పిఎఫ్ జవాన్ పుల్లయ్య, ఎక్స్ ఆర్మి అంజి తదితరులు మాట్లాడుతూ విద్యార్ధులు గొప్ప విద్యావంతులు, నాయకులు కావాలని ప్రోత్సహించారు. ఇంతటి చక్కటి కార్యక్రమాన్ని నిర్వహించిన స్కూల్ మేనేజర్ ఫాదర్ లూర్దు రాజ్ ఓసిడి, ప్రిన్సిపాల్ సిస్టర్ సిబిల్, అధ్యాపక బృందం, సహాయక బృందం విద్యార్ధులను అభినందించారు.

# క్షేత్రస్థాయి ప్రదర్శనల ద్వారా రైతులకు అవగాహన

కూసుమంచి ఆగస్టు 24 ప్రభాతవార్త

మండలంలోని సోమ్లాతండా గ్రామంలో భాస్వరం కరిగించే బ్యాక్టీరియా యొక్క ప్రదర్శన క్షేత్రాలను మండల వ్యవసాయ అధికారి రామదుగు వాణి నిర్వహించారు. భాస్వరం కరిగించు బ్యాక్టీరియాను వినియోగించటం వలన భూమిలో పేరుకుపోయిన భాస్వరాన్ని కరిగించి మొక్కకు అందుబాటు స్థితిలోకి తీసుకురావటం జరుగుతుందని తెలియజేశారు. ఈ పిఎస్‌బి ద్రావణాన్ని విత్తనశుద్ధి ద్వారా, నారు కట్టలు ముంచే పద్ధతి ద్వారా, ప్రధాన పొలంలో పశువుల ఎరువుతో కలిపి చల్లడం ఈ మూడు పద్ధతుల్లో ఏదో ఒక పద్ధతిని అనుసరించి వినియోగించవచ్చునన్నారు. తద్వారా భూమిలో



పేరుకుపోయిన భాస్వరాన్ని కరిగించటమే కాకుండా భాస్వరం ఎరువులపై పెట్టే ఖర్చును కూడా తగ్గించుకోవచ్చు అని తెలియజేశారు. నారు కట్టలు ముంచే పద్ధతిలో 20 నుండి 25 లీటర్ల నీటిక 500 మిల్లీలీటర్లు పి.ఎస్.బి. ద్రావణాన్ని కలిపి ఎకరానికి సరిపడే నారు కట్టలను 20 నిమిషాల పాటు ముంచిన తర్వాత నాటు



వేసుకోవాలని సూచించారు. ప్రధాన పొలంలో వాడే విధానంలో 100 కేజీల పశువుల ఎరువులో ఒక లీటరు పిఎస్‌బి ద్రావణాన్ని కలిపి చల్లుకోవాలి. ఈ రెండు విధానాలను రైతులకు ప్రదర్శన క్షేత్రం ద్వారా చేసి చూపించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి సి.హెచ్.సౌమ్య, రైతులు పాల్గొన్నారు.

# సబ్సిడీ డబ్బులు లబ్దిదారుల అకౌంట్‌ల్లోకి జమచేయండి

నేలకొండపల్లి, ఆగస్టు 24 ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే గొర్రెల సబ్సిడీ డబ్బులు నేరుగా యాదవ, కురుమల అకౌంట్‌ల్లోకి పంపాలని, అప్పుడే ప్రభుత్వం పెట్టిన గొర్రెల పంపిణీ పథకం లక్ష్యం నెరవేరుతుందని గొర్రెల, మేకల పెంపకందారుల సంఘం (జిఎంపిఎస్) జిల్లా కార్యదర్శి తుశాకుల లింగయ్య డిమాండ్ చేసారు. బుధవారం నేలకొండపల్లి నందు గొర్రెల, మేకల పెంపకందారుల సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం సంఘం నాయకుడు మారుతి కొండలరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో తుశాకుల లింగయ్య మాట్లాడుతూ రైతుబంధు, దళితబంధు తరహాలోనే యాదవ,



కురుమలకు నగదు బదిలీ చేయాలని ఆయన చెప్పారు. ప్రభుత్వం నగదు బదిలీకి నిర్ణయం చేసి నిర్దిష్టంగా సమయం ప్రకటించి లబ్దిదారుల వాటా ధనం కట్టిన రోజునే ప్రభుత్వ సబ్సిడీ డబ్బులు అకౌంట్‌ల్లోకి జమ చేసే విధంగా విధి, విధానాలను రూపొందించాలని ఆయన చెప్పారు. లబ్దిదారులు వాటా కట్టండి, మీకు సబ్సిడీ గ్రౌండింగ్ఎప్పుడు జరిగేది చెప్పలేమని చెబుతూ అధికారులు గందరగోళంకు గురి చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈ సమావేశంలో గొర్రెల, మేకల పెంపకందారుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు యడ్ల తిరుపతిరావు, నాయకులు మల్లెబోయిన శ్రీనివాసరావు, రాసాల కనకయ్య, ఎనికె నర్సింహారావు, సోముల జానయ్య, పచ్చిపాల వెంకటరత్నం, నేతుల వెంకటేశ్వర్లు, రాసాల నవీన్, లింగరాజు, సోమనబోయిన రామయ్య తదితరులు పాల్గొన్నారు.

# పంట పొలాలలోని మురుగు నీటిని బయటకు పంపండి

నేలకొండపల్లి, ఆగస్టు 24 ప్రభాతవార్త:

ప్రస్తుతం వరి పంట నారుమడి దశ నుంచి పిలకల ఏర్పాటు దశకు చేరుకున్నందున రైతులు పంట పొలాలలోని మురుగు నీటిని కాలువల ద్వారా బయటకు పంపాలని నేలకొండపల్లి మండల వ్యవసాయ అధికారి ఎస్‌వికే నారాయణరావు వెల్లడించారు. బుధవారం మూటాపురం గ్రామంలో వరి పంట పొలాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఏవో



ఎస్‌వికే నారాయణరావు మాట్లాడుతూ నత్రజని ఎరువు వాడకంను తాత్కాలికంగా నిలిపి వేయాలని, పొలం ఆరగట్టి మందులు పిచికారి చేయాలని ఆయన చెప్పారు. రైతులు తగిన జాగ్రత్త చర్యలు చేపట్టాలని ఆయన పలు సూచనలుచెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఇవో సాయినిఖిల, సిఇవో రంగారావు, రైతులు భూక్య రామకోటి, ఎల్లంపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# చేపల కుంటలను పరిశీలించిన జిల్లా ఫిషరీస్ అధికారి

నేలకొండపల్లి, ఆగస్టు 24 ప్రభాతవార్త:

భైరవునిపల్లి గ్రామం నందు కొత్తగా నిర్మించిన చేపల కుంటలను బుధవారం జిల్లా మత్స్యశాఖ అధికారి వి.ఆంజనేయస్వామి పరిశీలించారు. గత 2020-21 సంవత్సరంలో భైరవునిపల్లి గ్రామంకు చెందిన రైతులు పెద్దపాక వెంకటేశ్వర్లు, పెద్దపాక రామారావు తమ నాలుగు ఎకరాల ముప్పై కుంటల భూమిలో చేప పిల్లల పెంపకం కోసం జిల్లా కల్టక్టర్, జిల్లా మత్స్యశాఖ అధికారి అనుమతి ఇవ్వడంతో అట్టి పనులను పూర్తి చేసారు. దీంతో వాటిని పరిశీలించేందుకు జిల్లా మత్స్యశాఖ అధికారి వి.ఆంజనేయస్వామితో పాటు పిఆర్‌డిఈ శివగణేష్, ఏఇ శ్రీనివాస్, ఎఫ్ఎఫ్ఓ చాముండేశ్వరి తరలివచ్చి పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో పలువురు రైతులు పాల్గొన్నారు.



## పంటల నమోదు త్వరగా పూర్తి చేయాలి

దుగ్గొండి, ఆగస్టు 24, ప్రభాతవార్త

రైతుల సాగు పంటల నమోదును త్వరగా పూర్తి చేయాలని డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చరల్ అధికారి గోవిందు అన్నారు. మండలంలోని మల్లంపల్లి, వెంకటాపురం గ్రామాల్లో బుధవారం పంటల నమోదు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏఇవోలు పంటల నమోదు ప్రక్రియను పరిశీలించారు. పీఎంఏ. కిసాన్ ఈకెవైసి నమోదును త్వరగా చేయలన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో దయాకర్, టెక్నికల్ ఏవో శశికుమార్, ఏఇవోలు మధు, రాజేష్, రైతులు, నాగెల్లి నర్సింహారెడ్డి, జంగిలి రవి తదితరులు ఉన్నారు.

## ఉమెన్స్ రైట్స్ ఆర్గనైజర్‌గా కళ్యాణి

చెన్నారావుపేట, అస్టు 24, ప్రభాతవార్త

ఇంటర్నేషనల్ ఉమెన్స్ రైట్స్ ఆర్గనైజేషన్ మండల అధ్యక్షురాలుగా అలువాల కళ్యాణి నియమితులయ్యారు. ఈ మేరకు ఉమ్మడి వరంగల్ జిల్లా ఆర్గనైజేషన్ వర్కింగ్ ప్రసిడెంట్ పాలకుర్తి విజయ్‌కుమార్, జిల్లా మహిళా అధ్యక్షురాలు గద్దం సుభద్రలు నియామకపు పత్రాలు అందించారు. ల్లాయిగూడెం గ్రామానికి చెందిన కళ్యాణి సమాజ సేవలో భాగస్వా ములు అవుతూ డాక్టర్ బి.అంబేద్కర్ ఆలోచన విధానాలపై ప్రజలకు అవగాహన కలి ్పించారన్నారు. మండల బాధ్యతలు అప్పగించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. సహకరించిన వారికి

# పాలేరు



## ఎమ్మెల్యే రాజాసింగ్ వ్యాఖ్యలను ఖండించండి



తిరుమలాయపాలెం,ఆగస్టు 24, ప్రభాతవార్త :

ముస్లిం మనోభావాలను కించపరిచే విధంగా బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ చేసిన వ్యాఖ్యలను ఖండించాలని బహుజన సమాజ్ పార్టీ మండల కన్వీనర్ ఎన్నెబోయిన రమేషన బుధవారం పేర్కొన్నారు. మండల కేంద్రంలో పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ చేసిన వ్యాఖ్యాలు యువతను రెచ్చగొట్టి గొడవలను సృష్టించే విధంగా శాంతి భద్రతలకు ఆటకం కల్పించే విధంగాఉన్నాయని ఆయన అన్నారు. ఈ వ్యాఖ్యలను బహుజన సమాజ్ పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కో కన్వీనర్ ఎన్ బాబు, కొలిచలం శ్రీను, సీనియర్ నాయకులు మట్టే గురుమూర్తి, కొమ్ము పులే,కొమ్ము రాంబాబు, జిమఢు, ఎంవెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## రాజుకు ఉత్తమ సిఐగా అవార్డు

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:



ఫ్రెండ్లీ పోలిసింగ్‌తో ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ శాంతిభద్రతలను కాపాడుతున్న ఇల్లెందు సిఐ రాజుకు ఉత్తమ సిఐ అవార్డు వరించింది. ఈ అవార్డును జిల్లా ఎస్పీ కార్యాలయంలో బుధవారం ఎస్పీ చేతుల మీదుగా ఈ అవార్డును సిఐ రాజు స్వీకరించారు. ఈ సందర్భంగా సిఐ రాజు మాట్లాడుతూ శాంతి భద్రతలను కాపాడటంలో పోలీసులు నిత్యం ఎన్నో ఒడిదుడుకులను ఎదొర్కొంటున్నప్పటికీ విధి నిర్వహణలో బాగంగా వాటన్నింటిని పక్కన బెట్టి ప్రజా రక్షణే ధ్యేయంగా విధులు నిర్వహిస్తున్నామన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్‌తో పోలీసులు ప్రజలకు ఎంతో చేరువవుతున్నారన్నారు. చేసే సేవలను గుర్తించి అవార్డులను ప్రకటించడం ఎంతో ప్రోత్సాహకంగా ఉంటుందని పేర్కొన్నారు. ప్రజల రక్షణ కోసం నిరంతరం కృషి చేస్తున్న పోలీసుల సేవలను గుర్తించి అవార్డులను ప్రకటించడం ఉత్తమ సిఐగా తను చేసిన సేవలను గుర్తించి అవార్డును ప్రకటించడం ఎంతో సంతోషదాయకంగా ఉందన్నారు. పోలీసు వ్యవస్థలో ప్రతిభను గుర్తించి ఇటువంటి అవార్డులను ప్రకటించడంతో తమకు మరింత బాధ్యత పెరుగుతుందని ప్రజా సేవలో పోలీసులు ఎప్పుడూ ముందుంటారని తెలియజేశారు. ఈ అవార్డుకు తనను ఎంపిక చేసిన రాష్ట్ర పోలీసు ఉన్నతాధికారులకు జిల్లా ఎస్పికి కృతజ్ఞతలను తెలియజేశారు.

## ఓటర్‌కార్డుకు ఆధార్‌కార్డును అనుసంధానం చేయండి

నేలకొండపల్లి, ఆగస్టు 24 ప్రభాతవార్త:



కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటర్లు తమ ఓటర్ కార్డుకు ఆధార్‌కార్డును అను సంధానం చేసుకోవాలని తహసీల్దార్ దార ప్రసాదు వెల్లడించారు. బుధవారం స్థానిక విలేకరులతో మండల తహసీల్దార్ దార ప్రసాదు మాట్లాడుతూ గ్రామంలోని బూత్ లెవల్ అధికారిద్వారా ఓటర్‌కార్డుకు ఆధార్‌కార్డు అనుసంధానం చేసే కార్యక్రమం జరుగుతుందని ఆయన చెప్పారు. గ్రామంలోని పోలింగ్ స్టేషన్ బూత్ లెవల్ అధికారి వద్దకు వెళ్ళి మీ ఆధార్‌కార్డును ఫారం-6బికు జత చేసి ఇవ్వాలని ఆయన చెప్పారు. ఈ అవకాశాన్ని ఓటర్లు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# సంక్షేమ బాలుర గురుకులంలో పురుగుల అన్నంతో భోజనం

**పస్తులు ఉంటున్న విద్యార్థులు**

**నిరసనగా 5కిలో మీటర్లు**

**నడిచిన విద్యార్థులు**

**విద్యార్థులను పట్టించుకునే నాథుడే లేడు**

*తిరుమలాయపాలెం,ఆగష్టు 24, ప్రభాతవార్త :*

గిరిజన సంక్షేమ బాలుర గురుకులంలో విద్యార్థులకు గత వారం రోజుల నుండి కుళ్ళిపోయిన కూరగాయలు పురుగుల అన్నంతో





భోజనం పెడుతుంటే ఎంతో మంది విద్యార్థులు పస్తులు ఉంటున్న సంఘటన చోటు చేసుకుంది. విద్యార్థులు తెలిపిన వివరాలు ప్రకారం మండల పరిధిలోని మాదిరిపురంలోని గిరిజన సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలలో పురుగల అన్నం నీళ్ళ దారుతో భోజనం పడుతుంటే సుమారు. 450 మంది విద్యార్థులు నిరసనగా ఖమ్మం, వరంగల్ జాతీయ రహదారి వెంబడి 5కిలో మీటర్లు నడుస్తూ మండల కేంద్రానికి వెలుతుంటే విషయం తెలుసుకున్న అధికారులు వెంటనే అక్కడికి చేరుకొని విద్యార్థులను మళ్ళీ గురుకుల పాఠశాలకు తీసుకువెళ్ళి న వం న్య ల న ు పరిశీలి స్తామని హామీ ఇచ్చారు. సుమా రు వారం రోజు ల నుండి కుళ్ళిపోయిన కూరగాయలతో పురుగులు ఉన్న అన్నంతో భోజనం



పెడుతుంటే విద్యార్థులు ఎంత మానసిక మనోవేదన గురౌతున్నారు. సంక్షేమ భవనాన్ని 7ఎకరాల విస్తీరణలో రూ. కోట్లు పెట్టి కొత్తగా నిర్మించిన భవనంలో గుత్తేదారుడు వల్ల ఏలాంటి సౌకర్యాలు లేక వాడుకున్న నీరు ఎక్కడికిఅక్కడ నిల్వ ఉండడంతో విద్యార్థులకు విష జ్వరాలతో రోగాల బారిన పడ్డారు. తల్లిదండ్రులు విద్యార్థులను ఇంటికి తీసుకెళ్ళారు. ప్రభుత్వం విద్యార్థులకు ఎంతో నాణ్యమైన భోజనాలను అందిస్తున్నామని చెపుతున్నా గురుకుల పాఠశాలలో మాత్రం మెనూ ప్రకారం పెట్టడం లేదు. స్థానిక ఎమ్మెల్యే కందాల ఉపేందర్‌రెడ్డి సంబంధిత అధికారులను అలర్ట్ చేయగా వెంటనే ట్రైబల్ వెల్ఫేర్ డిపూనయటీ డైరెక్టర్ పి కృష్ణనాయక్, తహాశీల్దార్ డీ పుల్లయ్య,ఎండీవో జయరాం నాయక్, ఎస్సై వరాల శ్రీనివాస్, ఏటీడబ్ల్యు తిరుమలరావు, డేవిడ్ రాజ్, హాస్టల్‌లో తనిఖీచేసి హాస్టల్‌లో ఉన్న పరిసరాలను పరిశీలించారు. అనంతరం విద్యార్థుల కోసంతయారు చేసిన బోజనాన్నిపరిశీలించి సంబంధిత వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థి సంఘాలు పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించారు దీనికి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌నికోరారు.



# నగర అభివృద్ధి పనులు యుద్ధప్రాతిపదికన పూర్తిచేయాలి

**జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్**

*ఖమ్మం ప్రభాతవార్త ఆగష్టు 24*

నగరంలో జరుగుతున్న నగర అభివృద్ధి, సుందరీకరణ మిగులు పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టర్ ఛాంబర్‌లో నగరపాలక సంస్థ కమిసనర్ ఆదర్శ్ సురభితో కలిసి నగర అభివృద్ధి పెండింగ్ పనులపై కలెక్టర్ సమీక్షించారు. అమృతపథకం కింద జరుగుతున్న మంచినీటి పథకాల పనులు, గోళ్లపాడు ఛానల్ ఆధునీకరణ, సమీకృత మార్కెట్ సముదాయాల నిర్మాణాలు, వైకుంఠధామాలు, నగర సుందరీకరణలో భాగంగా జరుగుతున్న పట్టణ ప్రకృతి వనాల పనుల పురోగతిపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలో అమృతపథకం కింద జరుగుతున్న మంచినీటి సరఫరా పథకం పనుల్లో భాగంగా ఇంకనూ పెండింగ్‌లో ఉనన వాటర్‌ట్యాంకులు, పైప్‌లైన్ పనులను



సెప్టెంబర 15 నాటికి పూర్తిచేయాలని ఆదేశించారు. అదేవిధంగా ఇప్పటికే ఇంటింటికి నల్లా కనెక్షన్‌లో భాగంగా సుమారు 42వేల కనెక్షన్లు ఇవ్వడం జరిగిందని ఇప్పటికే ఉన్న 36వేల కనెక్షన్లతో పాటు నిర్దేశించిన లక్ష్యాన్ని పూర్తిచేసేందుకు పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. గోళ్లపాడుఛానల్ ఆధునీకరణలో భాగంగా మిగిలి ఉనన పనులను త్వరగా పూర్తిచేసి గ్రీనరీ ఏర్పాటు చేయాలని అదేవిధంగా పట్టణ ప్రకృతి వనాల పనులను కూడా వేగవంతం చేయాలని కలెక్టర్ అన్నారు. దీంతో పాటు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో జరుగుతున్న సమీకృత మార్కెట్ సముదాయ పనులు, వైకుంఠధామాల పనులను త్వరగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తేవాల ని కలెక్టర్ ఆదేశించారు. పబ్లిక్‌హెల్త్ ఇ.ఇ. రంజిత్‌కుమార్, మున్సిపల్ ఇ.ఇ. కృష్ణలాల్, డి.ఇ.రంగారావు, కాంట్రాక్టర్లు హన్మంతరావు, పవన్‌రెడ్డి, సంబంధిత ఏఈలు, ఏజెన్సీ బాధ్యులు తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.



# కొత్తగూడెం ఏరియా జీఎం జక్కం రమేష్‌కు సమస్యల వినతి

*కొత్తగూడెంసింగరేణి ఆగష్టు 24 ప్రభాతవార్త*

కిష్టారం ఓసీ నందు టిబిజికేఎస్ వైస్ ప్రెసిడెంట్ ఎం.డి.రజాక్ బుధవారం కొత్తగూడెం ఏరియా జీఎం జక్కం రమేష్‌ను కలిసి కిష్టారం ఓసీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను విన్నవించి చర్చించారు. వీటిలో ముఖ్యంగా సైకిల్ షెడ్ త్వరగా పూర్తిచేయాలని, క్యాంటీన్, రెస్ట్‌హాల్‌ను ఏర్పాటు చేయాలని, కార్మికులకు సరిపడా సులభ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయాలని, సూపర్‌వైజర్స్ అందరికీ అనగా ఓవర్మెన్, మైనింగ్‌సర్దార్... ఫోర్‌మెన్, మెకానికల్, ఎలక్ట్రికల్, అలాగే టెక్నీషియన్‌లకు రూమ్స్ ఏర్పాటు చేయాలని తెలిపారు. క్యాంటీన్ ఫెసిలిటీస్ మూడు షిఫ్ట్ నందు ఏర్పాటు చేయాలన్నారు. బస్ షెల్టర్‌ను ఏర్పాటు చేయాలని తదితర డిమాండ్‌లను విన్న జీఎం సానుకూలంగా స్పందిస్తూ అన్ని పనులు పూర్తిచేస్తానని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. రజాక్‌తో పాటు పి.ఒ. నరసింహారావు, మేనేజర్ వెంకటేశ్వరరావు, పిట్ సెక్రటరీ మురళీకృష్ణ, సంధి శ్రీనివాస్, మూర్తి, రమేష్‌నాయక్, అశ్వత్, యూసుఫ్, రాంబాబు,శ్రీధర్, ప్రసాద్, అశోక్, రఫీ, క్రాంతి, యాంబ్రోస్, యాకూబ్, శుక్ర, శేఖర్, నాగబాబు, సీనియర్స్ సందీప్‌లు ఉన్నారు.



## బంగారుపతక విజేత వందనను అభినందించిన మంత్రి తన్నీరు హరీష్‌రావు

*కొత్తగూడెంస్పోర్ట్స్ ఆగష్టు 24 ప్రభాతవార్త*



మెదక్ జిల్లాలో జరుగుతున్న 8వ తెలంగాణ రాష్ట్ర జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన ఎ.వందన షార్ట్‌పుట్‌లో బంగారుపతకం సాధించింది. బుధవారం రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్య శాఖామాత్యులు తన్నీరు హరీష్‌రావు బంగారు పతకాన్ని అందించి వందనకి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా భద్రాద్రికొత్తగూడెం జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రటరీ మహీధర్, అథ్లెటిక్స్ కోచ్ దుంపల మల్లికార్జున్‌రావు, సుష్మభాయ్ మన్విత అభినందనలు తెలియజేశారు.

## సకాలంలో పంటరుణాలు అందించాలి

**కలెక్టర్ అనుదీప్**

*కొత్తగూడెం ప్రభాతవార్త :*



రైతులకు సకాలంలో రుణాలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ తెలిపారు. బుధవారం డిఆర్డీవో కార్యాలయపు సమావేశ మందిరంలో సెర్ప్, డీపీఎం, ఏపీఎంలు సీసీలతో స్వయం సహాయక సంఘాలకు బ్యాంక్ లింకేజీ రుణాలు క్రెడిట్ ప్లాన్, రుణాలు రికవరీ బ్యాంకర్లతో పలు అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉల్వనూరు ప్రజలకు బ్యాంక్ సేవలు అందుబాటులో తెచ్చేందుకు నూతన బ్రాంచ్ ఏర్పాటు చేయాలని ఎల్డీఎంకు సూచించారు. పంటల సీజన్ ప్రారంభమైనందున అర్హులైన రైతులకు పెట్టుబడి రుణాలు అందజేయాలని అన్నారు. నిరుద్యోగ యుతవతకు ఉపాధి అవకాశల కల్పనకు బ్యాంకర్లు సహాకారం అందించాలని అన్నారు. స్త్రీనిది రుణాలు సకాలంలో మంజూరు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో డీఆర్డీవో మధుసుదన్ రాజు,ఉద్యాన అధికారి మరియన్న, వ్యవసాయ అధికారి అభిమన్యుడు, ఎల్డీఎం శ్రీనివాస్, ఎస్సీకార్పొరేషన్ ఈడీ ముత్యం, సెర్ప్ సిబ్బంది, డీపీఎంలు తదితరులు పాల్గొన్నారు.

## ఐటిసి పిఎస్‌పిడి సహకారంతో విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ : ఎమ్మెల్యే

*భద్రాచలం టౌన్ ప్రభాతవార్త:*

భద్రాచలం శాసనసభ్యులు పొదెం వీరయ్య భద్రాచలం పట్టణం గవర్నమెంట్ హైస్కూల్‌లో బుధవారం ఐటిసి పిఎస్‌పిడి సారపాక వారి చేయూతతో పిల్లలకు అందుబాటులోకి వచ్చిన లెనోవా లాప్‌టాప్‌ల కంప్యూటర్ రూమ్‌ను ప్రారంభించడం జరిగింది, అదేవిధంగా పిల్లలకు నోట్‌బుక్స్‌ను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సరెళ్ల నరేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు సిబ్బంది, జిల్లా కాంగ్రెస్ నాయకులు బుడగం శ్రీనివాస్, భోగాల శ్రీనివాసరెడ్డి, పిలక రమణారెడ్డి, సరెళ్ల వెంకటేష్, రవీందర్ రెడ్డి, తెల్లం నరేష్, ఉబ్బ వేణు, రాగం సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

